# తెలుగు జ్యోతి

## తెలుగు కళా సమితి వారి

వేసవి సంచిక : జులై – ఆగష్టు 2019



**Telugu Jyothi**
July - August 2019

A Literary Magazine from
**Telugu Fine Arts Society**




# Nritya Madhavi Group

***Imparting Knowledge … Comprehensively***

*Kuchipudi dance lessons By* ***Guru Smt. Divya Yeluri***

***Founder/Artistic Director, Nritya Madhavi School Of Dance***

***Off: 732-902-2131,Cell:908-397-2681,Other:908-397-7914***


***Email: NrityaMadhavi@gmail.com***













***Congratulations***
***and***
***Best Wishes to***
***TFAS Deepavali***
***Celebrations***
***from***
***Nritya Madhavi***



***An Odyssey Of Cultural Entanglement***

# తెలుగు కళా సమితి

# Telugu Fine Arts Society, Inc.

A tax exempt and not for profit corporation: Tax Id# 22-2534166
9 Yardley Ct, Franklin Park, NJ 08823: http://www.tfas.net

**Board of Trustees 2018-2020**

**President**
**Sudhaker Uppala**
9 Yardley Ct,
Franklin Park, NJ 08823
(732) 491-6503
*president@tfas.net*

**Vice President**
**Ranga Madisetty**
5 Woodbury Ct,
Edison, NJ 08820
(732) 470-7055
*vicepresident@tfas.net*

**Secretary**
**Madhu Rachakulla**
14 Clemmens Ct
Edison, NJ 08820
(913) 220-9172
*secretary@tfas.net*

**Treasurer**
**Renu Tadepalli**
12 Mistflower Lane
Princeton Jn, NJ 08550
(732) 539-2848
*treasurer@tfas.net*

**Membership Services**
**Damu Gedala**
(856) 577-7112
*membership@tfas.net*

**Cultural & IT Services**
**Venu Yeluri**
(908) 397-7914
**Prameela Gopu**
(732) 670-6575
*events@tfas.net*
*it@tfas.net*

**Youth Services**
**Jyothi Gandi**
(732) 208-9599
*youth@tfas.net*

**Community Services**
**Usha Darisipudi**
(732) 718-4184
*community@tfas.net*

**Advisors**
**Anand Paluri (Chair)**
**Sudhaker Rayapudi**
**Ram Kolluri**
**Dr. Janani Krishna**
**Hari Eppanapally**

**Telugu Jyothi**
**Vignan Kumar Utukuri**
Editor

July 31,2019



## అధ్యక్షుని కలం నుండి...

తెలుగు కళా సమితి సభ్యులకు, శ్రేయోభిలాషులందరికీ  వినాయక చవతి శుభాకాంక్షలు. పచ్చటి చెట్లు, హాయి గొలిపే వాతావరణం, ప్రకృతితో కలిసి పరవశించే సమయం.. ఈ వేసవి మీ అందరూ చక్కగా ఎంజాయ్ చేస్తున్నారనుకొంటున్నాను.

మీ అందరి సహాయ సహకారాలతో ఉగాది కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉగాది విశేషాలు, చిత్ర మాలికలు ఈ సంచికలో పొందుపరిచాము. అలాగే ఉగాది తరువాత తెలుగు కళా సమితి మరికొన్ని కార్యక్రమాలు నిర్వహించింది.  జూన్ నెలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విహంగం యోగా కార్యక్రమం నిర్వహించాము. ఈ యోగా కార్యక్రమానికి మంచి సంఖ్యలో సభ్యులు హాజరయ్యారు.

జులై నెలలో ప్రముఖ చిత్రకారులు శ్రీ మోక విజయ కుమార్ గారు చిత్రలేఖనం తరగతులు నిర్వహించారు, ఎడిసన్ మరియు సోమర్సెట్లో తె.క.స. నిర్వహించిన ఈ శిక్షణా శిబిరానికి 40 మంది విద్యార్థులు (పిల్లలు, పెద్దలు) విచ్చేసి చిత్రలేఖనం మెళకువలు తెలుసుకొన్నారు. విద్యార్థులు గీసిన కొన్ని చిత్రాలు ఈ సంచికలో అక్కడక్కడా ప్రచురించాము. ఈ సంచిక ముఖచిత్రంలో ఉన్నవి శ్రీ విజయ కుమార్ గారి కొన్ని కళా ఖండాల ప్రతిరూపాలు. ఇంత చక్కటి తరగతులు నిర్వహించిన శ్రీ విజయ కుమార్ గారికి మా అభినందనలు.

అలాగే ప్రముఖ వేద కవి, శతకకారుడు, సినీ గేయ కవి, పేరడీ మాంత్రికుడు శ్రీ జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు గారు మరియు సినీ రచయిత దర్శకులు శ్రీ వడ్డేపల్లి కృష్ణ గార్లతో ప్రత్యేక సాహితీ కార్యక్రమం నిర్వహించాము. నాట్స్ తో కలిపి సంయుక్తంగా నిర్వహించిన ఈ సభకు వందకు పైగా సాహితీ అభిమానులు వచ్చి కవితా మధురిమను ఆస్వాదించారు.

తెలుగు కళా సమితి వారి నిర్వహించే మరొక ముఖ్య కార్యక్రమం వేసవి వన భోజనాలు. ఆగస్టు నాల్గవ తేదీన నిర్వహించే వన భోజనాలకు మీరంతా విచ్చేసి విజయవంతం చేయవలసిందిగా నా విజ్ఞప్తి.

ఈ సంవత్సరం దీపావళి వేడుకలు నవంబర్ 16 వ తేదీన East Brunswick లో జరగనున్నాయి. ఈ వేడుకలకు సంబందించిన వివరాలు త్వరలో మీముందు ఉంచుతాము. గత సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా ప్రత్యేక దీపావళి సంచిక ప్రచురించాలని మా అభిలాష.  ఈ సంచికకై కథలు, కవితలు మరియు వంటల పోటీలు పెడుతున్నాము. వీటికి మీ రచనలు పంపవలసిందిగా మా విన్నపం.

మీ అందరి ఆదర అభిమానాలకు  మరొక్కసారి కృతజ్ఞతలు తెలియజేస్తూ..

మీ

ఉప్పల అనంత సుధాకర్

అధ్యక్షులు, తెలుగు కళా సమితి

# తెలుగు కళా సమితి

# Telugu Fine Arts Society, Inc.

## 2019 దీపావళి తెలుగు జ్యోతి ప్రత్యేక సంచిక : పోటీకి ప్రకటన

రాయండోయ్, రాయండోయ్ తెలుగు కథలనే రాయండోయ్ తెలుగు కవితలే కట్టండోయ్

కథలే రాసీ కవితలె కట్టీ బహుమతులెన్నో గెలవండోయ్

ఈ దీపావళి సంచికకి మీ అలంకారం సృజించండోయ్



**కథలకి మొదటి బహుమతి $100/-, రెండవ బహుమతి $50/-**

**కవితలకి మొదటి బహుమతి $50/-, రెండవ బహుమతి $25/-**

అంతే కాదు అసలు సిసలు **తెలుగు వంటకాలు** Indian Grocery Store కి వెళ్ళకుండా,

అంటే మామూలు grocery store లో కొన్న pancake mix తో ఊతప్పం వేయడం లాగా,

ఎలా చేయాలో చెప్పండి, **$50/-, $25/-** బహుమతులు వడ్డింపించుకోండి

రచనలైనా వంటల పద్ధతులైనా September 15 లోపల tjarticles@tfas.net కి పంపండి

**మీ పిల్లలెవరి చేతైనా తెలుగులో కానీ English లో కానీ వ్రాయించి పంపండి, పసందైన కబుర్లూ సామెతలూ ఏమైనా సరే పంపండి. ఇవి సాధారణకు ప్రచురణకు ఉపయోగించబడతాయి.**

**మరిక బహుమతులు కావాలంటే కొన్ని షరాలు**

- రచనలు unicode లో కానీ లేఖిని లాంటి utility లో గానీ టైపు చేసి పంపాలి
- కథలు single space లో నాలుగు పేజీలు మించకూడదు
- మీ రచనతో పాటు మీ ఊరూ, పేరూ, చిరునామా, email address, మీ పరిచయం, ఇది మీ సొంత రచన అనీ మరింకెక్కడా ప్రచురించలేదని మీ ధ్రువీకరణ పంపాలి
- బహుమతి పొందని కథలు, కవితలు వీలుని బట్టి తెలుగు జ్యోతిలో సాధారణకు ప్రచురణకు ఉపయోగించబడతాయి
- ఇప్పటి దాకా తెలుగు జ్యోతి కి పంపిన రచనలేవీ ఈ సంవత్సరం పోటీలో మళ్ళీ పరిశీలించము
- మీరు తెలుగు కళా సమితి (TFAS) కార్యవర్గ సభ్యులూ, తెలుగు జ్యోతి సంపాదక సమితి సభ్యులూ కానీ వారి కుటుంబ సభ్యులు కానీ అయి ఉండకూడదు.

మరిన్ని వివరాలకు సంప్రదించండి


| | | | | | |
|---|---|---|---|---|---|
| Vignan Kumar Utukuri | 973 525 5201 | Sudhaker Uppala | 732 491 6503 | Madhu Rachakulla | 913 220 9172 |
| Kumar Tadepalli | 732 586-9320 | Jyothi Gandi | 732 208 9599 | Usha Darisipudi | 732 718 4184 |
| Venkata Lanka | 973-756-5903 | | | | |

# సంపాదకీయం

ఇది వేసవి సంచిక.

వానలు కురిసీ కురిసీ ఆలస్యంగా వచ్చిన ఎండలు మణీ మండుతున్నాయి. ఆలస్యం గ్రీష్మం భీకరం అనిపిస్తునాయి. ఈ ఎండలలో కొన్ని చల్లని వార్తలు.

మొదటిది సర్వశ్రీ లంకా వేంకట కృష్ణా రావు, బొగ్గవరపు లవ కుశ, తాడేపల్లి కుమార్ గార్లతో మన తెలుగు జ్యోతి సంపాదక వర్గం పూర్తి స్వరూపానికి రావడం.

మరో వార్త, క్రితం దీపావళికి లాగే ఈ దీపావళికి కూడా తెలుగు జ్యోతి కి కథలూ, కవితలూ, వంటల పోటీలు నిర్వహించాలన్న కళా సమితి వారి నిర్ణయం. ఆ ప్రకటన మీకు email లో వచ్చి ఉండాలి, లేకపోతే ఈ సంచికలో చూడండి. మీ ' బంధుమిత్ర పరివారం' అందరికీ ఆ పోటీ సంగతి చెప్పండి.

అన్నింటికన్నా ముఖ్య వార్త, మన భారతీయులందఱం గర్వ పడదగ్గ మంచి వార్త: ఈ 2019 సంవత్సరపు Scripps National Spelling Bee లో ఎనిమిది మంది సంయుక్త విజేతలలో ఏడుగురు మన వారి పిల్లలు, అందులో ఒకరు కొడాలి అభిజయ్ తెలుగు బిడ్డ, ఇద్దరు New Jersey వాళ్ళు. మనవారి సరస్వతీ తపస్సుకి అంతకన్నా గొప్ప తార్కాణం ఏమున్నది అనిపిస్తున్నది.

ఇక ఈ సంచికలో:

అందుకోవమ్మ - సుప్రభ గారి సరస్వతీ ప్రార్థన తో ప్రారంభం

వాన కురిసిన రాత్రి - జడా సుబ్బారావు గారి ఆలోచనాత్మక రచన. Frank Sinatra పాడిన Strangers on a train జ్ఞప్తికి తెచ్చింది.

దేవుడి పేరిట చేసినదిది న్యాయమా అన్యాయమా అన్న మీమాంస లో పెట్టారు మనల్ని 'దేవుడి గుట్ట ' వ్రాసిన మధుకర్ గారు

శ్రీ శిష్ట గారి 'నీ ఇష్టం...' చదువుతుంటే 'మనసు మూగదే గానీ బాసుండది దానికీ....' అనిపిస్తుంది

సుజనా దేవి గారు క్రీడా రంగంలో యుద్ధానికీ అసలు యుద్ధానికీ ' తేడా' చాలా బాగా చూపించారు

దేశపరంగా మనమెంత అభివృద్ధి సాధించినా స్త్రీ జీవితం ఇంకా Bride burning దశలోనే ఉన్నదని మఱొక్క సారి గుర్తు చేశారు, సరోజ గారు 'మెఱుపు' కథలో

'ఉపనయనం ఒక సరదా కథ' వేణుగారు తన కథకి తనే సరియైన వ్యాఖ్యానం చేశారు

'నోరెంత మండిన యంత యానందము గలుగు గదరా సుమతీ'. మన అచ్చ తెలుగు పచ్చి మిరపకాయ బజ్జీని మరోసారి మెచ్చుకున్నారు సరోజా కృష్ణ గారు

మీ మెదడుకి పదును, సంస్కృత సామెతల మీద బండారు రాజారావు గారి సవాలు.

అడిగినంతనే 'అక్క మహాదేవి' మీద వారు వ్రాసిన వ్యాసం పంపిన ప్రముఖ రచయిత నారాయణ స్వామి గారికి ధన్యవాదాలు.


## సంపాదక వర్గం


**ఊటుకూరి విజ్ఞాన్ కుమార్ (Editor), లంకా వేంకట కృష్ణా రావు, బొగ్గవరపు లవ కుశ, తాడేపల్లి కుమార్**

## BOT Representatives

**దరిసిపూడి ఉష (Associate Editor), గండి జ్యోతి**

# సిలికానాంధ్ర మనబడి

(అమెరికాలో ACS-WASC గుర్తింపు పొందిన ఏకైక తెలుగు విద్యాలయం)



10+ దేశాలు
30+ రాష్ట్రాలు
250+ ప్రాంతాలు

తెలుగు
చదవడం
వ్రాయడం
మాట్లాడడం
నేర్చుకోండి

12 సం॥లు
45000+ విద్యార్థులు
1200+ భాషాసేవకులు

**గుర్తింపు**

- పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం గుర్తింపు
- అమెరికాలోని వివిధ స్కూల్ డిస్ట్రిక్ట్‌లలో ప్రపంచభాషగా (World Language Credit) గుర్తింపు
- ప్రఖ్యాత WASC సంస్థచే గుర్తింపు

**పరీక్షలు**

- ప్రకాశం, ప్రభాసం విద్యార్థులకు విశ్వవిద్యాలయం పరీక్షలు
- సుశిక్షితులైన ఉపాధ్యాయులచే శిక్షణ

**కార్యక్రమాలు**

- పిల్లల పండుగ, తెలుగు మాట్లాట, బాలానందం, తెలుగుకుపరుగు, పలుకుబడి, పద్యనాటకం, నాటకోత్సవం....

## తరగతులు ప్రారంభం
## సెప్టెంబర్ 7, 2019

**తరగతులు**

బాలబడి | ప్రవేశం | ప్రసూనం
ప్రకాశం | ప్రమోదం | ప్రభాసం

4 - 6 సం॥ బాలబడి
6+ సం॥ ప్రవేశం

Website : manabadi.siliconandhra.org
Email : manabadi@siliconandhra.org

Contact: 1-844-626-BADI (2234)

Follow us on :
/SiliconAndhraManaBadi

NJ Contacts: Kiran Duddagi @ 732-910-4431
Kanya Peruri @ 609-439-7795

**NJ Locations**

1. Bordentown-Chesterfield 2. Bridgewater-Hillsborough
3. Edison 4. Flemington
5. Kendall Park - South Brunswick - North Brunswick
6. Monroe - Dayton
7. Montgomery - Skillman 8. Morganville - Matawan
9. Moorestown - Mt. Laurel
10. Parsippany 11. Piscataway
12. Princeton - Plainsboro - Robbinsville
13. Summit - New Providence - Millburn

New Locations: Mahesh Nagella @ 708-829-4958

# విషయ సూచిక


| | |
|---|---|
| అధ్యక్షుని కలం నుండి : ఉప్పల అనంత సుధాకర్ | 3 |
| సంపాదకీయం : ఊటుకూరి విజ్ఞాన్ కుమార్ | 5 |
| అందుకోవమ్మ : సుప్రభ | 11 |
| వాన కురిసిన రాత్రి... : డా. జడా సుబ్బారావ్, నూజివీడు | 13 |
| దేవుడి గుట్ట : మధుకర్ వైద్యుల, హైదరాబాద్ | 17 |
| నీ ఇష్టం అనుకో ... మరి, నీకెప్పుడు అనిపిస్తుంది అలా? : శ్రీ శిష్ట్ల, డెలవేర్ | 20 |
| సామెతలూ, మూలాలూ : బండారు రాజారావు, న్యూ జెర్సీ | 22 |
| తేడా : నామని సుజనా దేవి, హుస్నాబాద్ | 24 |
| మెరుపు : కొమరవోలు సరోజ | 28 |
| మిరపకాయ 'బజ్జీ' : సరోజా కృష్ణ | 31 |
| అక్క మహాదేవి 'వచనాలు' : స్వామి వెంకటయోగి, న్యూ జర్సీ | 32 |
| "ఉపనయనం .... ఓ సరదా కథ" : వింజమూరి వేణు | 36 |


## From TFAS (April - July 2019)


| | |
|---|---|
| ఉగాది ఉత్సవాలు - నివేదిక | 9 |
| తెలుగు కళా సమితి కార్యవర్గం | 10 |
| ఉగాది ఉత్సవాలు - చిత్ర మాలిక | 12 |
| తెలుగు కళా సమితి వారునిర్వహించిన/సహకరించిన వివిధ కార్యక్రమాలు | 16 |
| చిత్రలేఖనం శిక్షణా శిబిరం - చిత్ర మాలిక | 19 |
| చిత్రలేఖనం విద్యార్థులు గీసిన చిత్రాలు | 26, 31, 37 |
| శ్రీ సుమన్ గారి అభినందన పత్రం (ఉగాది ఉత్సవం రోజు అందజేయబడింది) | 21 |
| విహంగం యోగా - చిత్ర మాలిక | 27 |


**Opinions expressed in this volume are those of the authors and not of TFAS.**

తెలుగు కళా సమితి

# Telugu Fine Arts Society

A 501 (c) Non Profit Org, Tax ID : 22-2534166, www.tfasnj.org

*Cordially invites you, your family and friends to*

## The Annual Family Picnic

New Date

04 Aug 2019

**Burke's Park, Washington Rd, Parlin, NJ 08859**

**on Aug 4, 2019 (Sunday) from 10 AM to 4 PM**

ఆహ్లాదకరమైన వాతావరణంలో
వేసవి వనభోజనాలు

- Games
- Raffle
- Mehendi

Delicious Lunch

Free Admission

### Interactive Special Session on



Mallakam



Honey Bees & Extraction



Container Gardening

**Registration is Required**
Register at www.tfasnj.org

*For Details Contact*

Sudhaker Uppala - 732 491 6503
Renu Tadepalli - 848 248 7285
Venu Yeluri - 908 397 7914
Ranga Rao Madisetty - 973 207 0132
Damu Gedala - 856 577 7112
Jyothi Gandi - 732 208 9599
Madhu Rachakulla - 913 220 9172
Prameela Gopu - 732 670 6575
Usha Darisipudi - 732 718 4184


New York Life

SUPPORTERS

Athidhi
Swagruha Foods
samudhra
Allstate. You're in good hands.
SPICE PARADISE FRESH INDIAN CUISINE BIRYANI • SOUTH INDIAN INDO-CHINESE • KABAB
UNDAVALLI
Spice House
dakshin
GODAVARI
MIRCHI INDIAN HOMESTYLE CUISINE
Compugra Systems, Inc.

Media Partners

mana tv
TV5 NEWS
TV9
GK TV
TV ASIA
NTV
TELUGU NRI RADIO
YOYO TV
SUNRISE TV

digitalaya • +91 9246 578 478

# ఆనందోత్సాహాలతో జరిగిన
# తెలుగు కళా సమితి, న్యూజెర్సీవారి ఉగాది ఉత్సవాలు

న్యూజెర్సీ తెలుగు వారు శ్రీ వికారినామ సంవత్సర (2019) ఉగాది వేడుకలను శనివారం, ఏప్రిల్ 20న తెలుగు కళా సమితి కార్య వర్గం ఆధ్వర్యంలో స్థానిక ఈస్ట్ బ్రన్స్ విక్ మిడిల్ స్కూల్, న్యూజెర్సీలో ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. కన్నులవిందుగా జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు 800 మంది తెలుగువారు పాల్గొని పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ప్రముఖ సినీ కథానాయకుడు శ్రీ సుమన్ గారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేశారు. తెలుగు కళా సమితి కార్య వర్గం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు.

ఈ సందర్భంగా తెలుగు కళా సమితి అధ్యక్షులు శ్రీ సుధాకర్ ఉప్పల గారు కార్యక్రమానికి వచ్చిన వారందరికీ తెలుగు శ్రీ వికారినామ సంవత్సర సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ వేద పండితులు శ్రీ రఘు శర్మ శంకరమంచి గారు వికారి నామ సంవత్సర ఉగాది పంచాంగ పఠన కార్యక్రమం నిర్వహించారు. కమ్యూనిటీ కార్యదర్శి శ్రీమతి ఉషా దరిసిపూడి, తెలుగుజ్యోతి సంపాదకులు శ్రీ విజ్ఞాన్ కుమార్ గారి ఆధ్వర్యంలో సాహిత్య కార్యక్రమం, తెలుగు సామెతల పోటీలు, తెలుగుజ్యోతి ఉగాది సంచిక ఆవిష్కరణ జరిగాయి.

సాంస్కృతిక కార్యదర్శులు శ్రీ వేణు యేలూరి, శ్రీమతి ప్రమీల గోపు ఆధ్వర్యంలో సాగిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఎంతగానో అలరించాయి. యువజన కార్యదర్శి శ్రీమతి జ్యోతి గండి ఆధ్వర్యంలో తెలుగు కళా సమితి వారి యువత పలు విభాగాలలో సేవలు అందించారు. తెలుగు కళా సమితి ఉపాధ్యక్షులు శ్రీ రంగా మాడిశెట్టి వెండర్స్ నిర్వహణను సమర్ధవంతంగా నిర్వహించారు.

మధ్యాహ్న కార్యక్రమాల అనంతరం సాయత్రం ఆరు గంటలకు తెలుగు కళా సమితి ట్రస్టీ శ్రీదాము గేదెల ఆధ్వర్యంలో షడ్రసోపేతమయిన విందుభోజనంతో సాయంత్రం కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

తెలుగు కళా సమితి కార్యవర్గము, సలహాదారులు (advisors), ముఖ్య అతిధి సినీ కథానాయకుడు శ్రీ సుమన్ గారికి సన్మానం నిర్వహించి ఉగాది ప్రత్యేక పురస్కారం అందచేసారు. తెలుగు కళా సమితి అధ్యక్షులు శ్రీ సుధాకర్ ఉప్పల గారు, శ్రీ సుమన్ గారి నాలుగు దశబ్దాల సినీ ప్రస్థానం గురించి ప్రేక్షులకి తెలియజేసి సన్మాన పత్రం చదివారు. శ్రీ సుమన్ గారు మాట్లాడుతూ ఎక్కడికి వెళ్లినా మనం ఎక్కడున్నా మనం మన సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుకోవాలని, మన పిల్లలకి మనం తప్పకుండా నేర్పాలని, తెలుగువారందరిని ఒక్కచోటికి చేర్చి వివిధ కార్యక్రమాలని నిర్వహించడం హర్షించదగ్గ విషయమని, తనలాంటి కళాకారులని ఆహ్వానించి అందునా ఉగాది పర్వదినాన సత్కరించడం తాను చేసుకున్న అదృష్టమని తెలియ జేశారు.

సెనేటర్ సామ్ థామ్సన్ గారు న్యూజెర్సీ స్టేట్ గవర్నమెంట్ తెలుగు కళా సమితికి అందచేసిన ప్రొక్లమేషన్ చదివారు. శ్రీమతి శాంతి నర్రా (ఫ్రీహోల్డర్), శ్రీ ఉపేంద్ర చివకుల (కమిషనర్, న్యూ జెర్సీ పబ్లిక్ .యుటిలిటీస్) ప్రసంగించారు

విందు అనంతరం శ్రీ రోహిత్ (ఇండియన్ ఐడల్ రన్నర్), ప్రముఖ గాయనీమణులు శృతి, గాయత్రి బృందం అలాపించిన పాటల కచేరి (మ్యూజికల్ నైట్) ప్రేక్షకులను ఎంతో అలరించింది. అలనాటి మధుర గీతాలతో మొదలుపెట్టి జానపద, సాంఘిక, ఫాస్ట్ బీట్ పాటలతో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. ప్రేక్షకుల హర్షధ్వానాలు, చప్పట్లతో వేదిక ప్రాంగణం మార్మోగిపోయింది. ప్రముఖ మిమిక్రీ కళా కారుడు, వెంట్రిలాక్విస్ట్, కళారత్న శ్రీ మల్లం రమేష్ హాస్య భరితమైన మిమిక్రి, శబ్దాల అనుకరణతోపాటు, వెంట్రిలాక్విజమ్ ప్రదర్శనతో ఉగాది వేడుకల్లో ప్రేక్షకులను అలరించారు. శ్రీ మల్లం రమేష్ గారు చిన్నారుతో కలిసి చేసిన ప్రత్యేక అభినయ కార్యక్రమం ఆహుతులను రంజింపచేసింది.

కోశాధికారి శ్రీమతి రేణు తాడేపల్లి ఈ ఉగాది కార్యక్రమం టిక్కట్లు అమ్మకం, రిజిస్ట్రేషన్ డెస్కు నిర్వహణను సమర్ధవంతంగా నిర్వహించారు. ఈ ఉగాది వేదికను అలంకరించిన శ్రీమతి గిరిజ మాదసి గారిని, సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేసిన శ్రీ సాలు జేమ్స్ గారిని, ఈ ఉగాది వేడుకలను చక్కగా చిత్రీకరించిన ఫోటోగ్రాఫర్ ఆనంద్ గారిని మరియు రుచికరమైన భోజనం అందించిన స్వగృహ రెస్టారెంటు వారికి తెలుగు కళా సమితి కార్యవర్గం ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియచేసింది.

మీడియా ప్రతినిధులుగా శ్రీ శ్రీధర్ చిల్లర, శ్రీ విలాస్ జంబుల, శ్రీగోపి తాటి వ్యవహరించారు. చివరిగా కొత్తగా చేరిన సభ్యులకు, స్వచ్ఛంద సేవకులకు, ఈ కార్యక్రమానికి హాజరైన సభ్యులకు, కార్యవర్గానికి, ధన సహకారాన్నందిస్తున్న స్పాన్సర్స్ లకు కార్యదర్శి మధు రాచకుళ్ళ ధన్యవాదాలు చెపుతూ జనగణమన జాతీయగీతంతో కార్యక్రమాన్ని ముగించారు.

# Telugu Fine Arts Society

## Board of Trustees : 2018 - 2020




Sudhaker Uppala
President



Ranga Madisetty
Vice President



Madhu Rachakulla
Secretary



Renu Tadepalli
Treasurer



Venu Yeluri
Cultural & IT Chair



Prameela Gopu
Cultural & IT Chair



Jyothi Gandi
Youth Chair



Damu Gedala
Membership Chair



Usha Darisipudi
Community Chair


## Advisory Board




Anand Paluri
Chair



Ram Kolluri
Member



Sudhakar Rayapudi
Member



Dr. Janani Krishna
Member



Hari Eppanapally
Member


## Telugu Jyothi


Vignana Kumar Utukuri
Editor



# అందుకోవమ్మ

సుప్రభ, న్యూ జర్సీ

**సీసమాలిక**

సంబరమిచ్చెడి యంబవు నీవని

సన్నుతి చేసెద సంతసాన

అంబల కందరికమ్మవు నీవని

యాదరముంచెద నహరహమ్ము

శంబరారియు మెచ్చు శంకరివీవని

సద్భక్తిఁ గొల్చెద శక్తికొలది

తుంబురునిగతి ప్రతోషమీకున్నను

దోచినట్లుగఁ బాడి తులకరింతు

మహిళలందరు గొల్చు మహనీయమూర్తివి

మహిలోన నీ సాటి మగువ యెవరు

అహిభూషణుండెంచు హరువు నీదగునమ్మ

యఖిలలోకారాధ్య యమిసుపూజ్య

తుహినాద్రి కన్యవై తురగలించెదవీవె

రహిమీర మముఁగాయు రాజ్ఞివగుచు

తుహినాంశు కోటియుఁ దుల్యమ్ము కాఁబోదు

తిలకించ నీదైన చలువ, నిజము

**తేట గీతి**

తలఁచుకొందును నిన్నె నేనలుపు లేక

కలిమి లేముల నందును గలల నైన

వెలుఁగు నీదది పరికించఁ గలుగు దినము

తెలియ నెప్పుడొ యనుకొంచు నిలిచియుందు

--

ప్రతిదినమ్మును భావించి ప్రణతులీయ

బ్రతుకు నావను నడిపెడి యతివ వగుచు

సతము నను( బ్రోచి తనిపెడు శక్తివీవు

క్షితిని నీకన్న మించిన చెలువ గలద

--

డెందమందున నెలకొని పొందు మీఱ

ఛందమందునఁ బలికెడి యిందువదన

వందనమ్ములు నీకివే వందవేలు

అందుకోవమ్మ జగదంబ యాదరాన

*****

*శంబరారి = మన్మథుఁడు*

*శంకరి = సుఖమును కలిగించునది, పార్వతి*

*ప్రతోషము = మిక్కిలి సంతోషము*

*తులకరింతు = సంతోషించెదను*

*అహిభూషణుండెంచు హరువు -= శివుడు మెచ్చుకొను*

*అందము, విధము*

*యమిసుపూజ్య = మునులచే చక్కగా పూజింపదగినదానా*

*తుహినాద్రి కన్య = మంచుకొండ కూతురు*

*తురగలించు =ప్రకాశించు*

*రహి = ప్రేమ*

*తుహినాంశు కోటి = కోటి చంద్రులు*

*క్షితి=భూమి*

# ఉగాది ఉత్సవాలు - చిత్ర మాలిక




















# వాన కురిసిన రాత్రి...

డా. జడా సుబ్బారావ్, నూజివీడు

ఆకాశం నిండా కరిమబ్బులు కమ్ముకున్నాయి. చినుకులుగా మొదలైన వాన అంతకంతకూ ఎక్కువకాసాగింది. వుండుండి వినిపిస్తున్న ఉరుముల చప్పుడు భయంకరంగా ప్రతిధ్వనించసాగింది. ఆకాశంలో మెరుపొచ్చినప్పుడల్లా ఆ వెలుగులో వాకిట్లోని చెట్లన్నీ వింతగా మెరుస్తున్నాయి.

కిటికీ దగ్గరగా కుర్చీ వేసుకుని బయటకు చూస్తూ కూర్చున్నాడు అభిలాష్. ఆకాశం నుండి చినుకులు పడడం ఆనందమే అయినా ఆ తర్వాత ఏర్పడే బురదలో నడవడం చాలా చిరాకు అభిలాష్ కి. అయినా మనసుకి ఆహ్లాదం కలిగించే వాన చప్పుడంటే విపరీతమైన ఇష్టం అతనికి. చాలాసేపటినుండి అక్కడే కూర్చుని బయటికి చూడసాగాడు. ఇళ్లలో వెలుగుతూ బయటికి కనిపించే వెలుతురు తప్ప వీధిదీపాల జాడలేదు.

వారం క్రితం ఆ ఊరికి వచ్చాడు అభిలాష్. తెలిసిన బంధువుని ఆస్పత్రిలో పెడితే తండ్రి రాలేక అతనిని పంపించారు చూసిరమ్మని. తీరా వస్తే ఐసీయూలో వున్న పేషెంటుని ఇంటికి తీసుకొచ్చే వరకు ఇంట్లోనే వుండమని అడిగారు బంధువులు. తప్పేదిలేక వుండవలసి వచ్చింది.

ఉదయమంతా ఆస్పత్రిదగ్గరే ఉండడం, బయటేదో తిని సాయంత్రం ఇంటికి చేరుకోవడం, రాత్రంతా ఒక్కడే ఇంట్లో గడపడం అలవాటైపోయింది. దానికితోడు సాయంత్రం ఇంటికి వచ్చీరాగానే తగులుకున్న వర్షాన్ని చూస్తుంటే మనసులో ఆనందంగానే ఉన్నా ఇంటిదగ్గర వాతావరణం గుర్తొచ్చి మనసంతా దిగులుగా అయిపోయింది.

ఆప్యాయతనూ, అనురాగాన్నీ అమృతంలా పంచే అమ్మనూ, అనుబంధాలతో పెనవేసుకున్న ఊరినీ, అలుపెరగ కుండా ఆటలాడిన బాల్యస్నేహితుల్నీ, ఈతకొట్టిన పిల్లకాలువనీ, దెయ్యంకథల పరిచయానికి నిలయమైన "మంగమ్మ డాబా'ని రచ్చబండనీ, ఊరిముచ్చట్లనీ వదిలిపెట్టి ఊరు కాని ఊరిలో కొన్ని రోజులే అయినా ఇలా గడపాల్సి వస్తుందని కలలో కూడా అనుకోలేదు. అయినా ఎప్పుడూ ఊరిలో వుంటే "ఎప్పుడూ ఇక్కడేనా' అనిపించేది. ఇప్పుడేమో "ఎప్పుడెప్పుడు ఊరెళ్ళి పోదామా' అని మనసు ఉవ్విళ్ళూరసాగింది. అందుకే అంటారేమో "దూరమైతేనే కొన్ని వస్తువుల పట్ల మమకారం పెరుగుతుందని. ఎవరో చెప్పగా అంతగా రుచించలేదుగానీ అనుభవంలోకి వచ్చేసరికి దానిలోతు మరింతగా తెలియసాగింది.

ఉన్న ఊరు... ఉన్న ఊరే! ఊరినిండా బంధువులే. నోరారా పిల్చుకునే అవధులు లేని అనుబంధాలు. ఎవరెవరికి ఏమవుతారో తెలియకపోయినా వరసలు పెట్టి పిలవడం, వారితో వేళాకోళాలాడడం అదో ఆత్మీయతను కలిగిస్తుంది.

ఉరిమిన చప్పుడుకి ఉలిక్కిపడి ఆలోచనల్ని దాటుకుని కిటికీలో నుంచి వెలుపలికి చూడసాగాడు. దూరంగా కనిపించే ఇళ్లలో నుంచి, తెరిచిన కిటికీలలో నుంచి మనుషులు కనిపించసాగారు. రెండిళ్ళ అవతలున్న కిటికీలో నుండి ఎవరిదో రూపం అస్పష్టంగా కనిపించసాగింది. కళ్ళు పెద్దగా చేసుకుని చూస్తున్నా వెనుకవైపున్న పెద్ద జడ తప్ప ఏమీ కనిపించలేదు. చినుకుల్ని దాటూకుని దూరాన్ని దగ్గర చేయడానికి అతని కళ్ళు తీవ్రంగా ప్రయత్నించసాగాయి. ఉన్నట్లుండి ఒక్కసారిగా ఆకాశం మెరవడం, ఆ వెలుగులో అస్పష్టంగా కనిపిస్తున్న రూపం ఇతనివైపు తిరగడం ఒకేసారి జరిగాయి. అంత వర్షంలోనూ అతని నుదిటిపై చెమట పట్టసాగింది. అయినా దాన్ని పట్టించుకునే స్థితిలో అతని మనసు లేదు. మనసుని బలంగా తాకిన ఆమెవైపు కళ్లు చిట్లించుకుని చూడసాగాడు. తెల్లడ్రస్సు వేసుకున్న ఆమె రూపాన్ని చూసి మొదట ఆశ్చర్యపోయాడు. అంత వానలో తెల్లదుస్తులు ధరించడం అతనికి వింతగా అనిపించింది. అయినా "లోకో భిన్న రుచి' అన్నట్లు ఎవరి రుచులు వారివి, ఎవరి ఆనందం వారిది. ఒకరి అభిరుచుల మీద మన నిర్ణయం అనవసరం.

వాన తీవ్రత తగ్గి చిన్న చినుకులుగా కురవసాగింది. ఇక్కడ ఈ ఇంట్లో కిటికీకి దగ్గరగా నిల్చుని తనెలా ఆమెని చూడసాగాడో అక్కడ ఆమె కూడా ఆ కిటికీ దగ్గరగా నిల్చుని అతనివైపు చూడసాగింది. ఒకర్నొకరు చూస్తున్న భావన కలుగుతుంది తప్ప ఎవరి చూపు మీదా మరొకరికి స్పష్టత లేదు. "అసలు నన్నెందుకు చూస్తారు' అనే అనుమానంతో ఒకర్నొకరు చూసుకుంటూ అలాగే నిల్చున్నారు.

అభిలాష్'కి అంతా అయోమయంగా ఉంది. ఫ్యానుగాలికి ఎగురుతున్న ఆమె కురులు చూస్తూ కాసేపు అలాగే నిల్చున్నాడు. ఆమె తనని గమనిస్తుందో లేదోనని పరీక్షించడానికి కిటికీకి మరింత దగ్గరగా నిలబడి "హాయ్...' అన్నట్లు చేయి ఊపాడు.

Contd.. 14

చూసిందో చూడలేదో అర్థం కాలేదు. అయినా ఆశ చావక రెండోసారి “హాయ్’ అన్నట్లు మళ్ళీ చేయి పైకెత్తాడు. కాసేపటి తర్వాత అవతలి కిటికీలో నుంచి అలజడి మొదలైంది. “తననో కాదో’ అనే సందిగ్ధంతోనూ, “నన్నే అయితే అంత ధైర్యంగా పిలుస్తాడా’ అనే భావంతోనూ ఆమె అటూఇటూ కదలడం స్పష్టంగా కనిపించసాగింది అభిలాష్’కి. కాసేపు కిటికీ దగ్గర ఖాళీ కనిపించింది.

ఆమెతో పాటు వేరే వాళ్ళెవరూ అటువైపు వచ్చినట్లు అనిపించలేదు. గుండెల్లో భయం మొదలైంది అభిలాష్’కి. ఊరుకాని ఊరిలో తనెందుకు ఇలా చిక్కుబడిపోయాడో అర్థం కాలేదు. ఒకవేళ తనని తప్పుగా అర్థంచేసుకుని ఆ అమ్మాయి తన తల్లిదండ్రులతో వస్తే తన పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవడానికే భయంగా అనిపించింది. అసలు ఆమెను చూసినవాడు ఊరుకోకుండా చెయ్యెందుకు ఊపినట్లు? మనసంతా గజిబిజిగా అనిపించసాగింది. బయట వాన కురుస్తున్నా ఒళ్ళంతా చెమటతో తడిసిపోసాగింది.

***

నిముషాలు వేగంగా దొర్లిపోతున్నాయి. అసహనంగా భయంభయంగా గదిలో తిరగసాగాడు అభిలాష్.

కాసేపటి తర్వాత తలుపు చప్పుడైంది. ఒక్కసారిగా అభిలాష్ గుండె ఝల్లుమంది. ఇంతవానలో ఇక్కడికి వచ్చేదెవరు? వారం నుంచీ ఉంటున్నా చుట్టుపక్కలవారితో అంతగా పరిచయాలు కూడా లేవు. మనసుని తొలిచేస్తున్న ప్రశ్నల్ని దాటుకుంటూ వెళ్ళి తలుపుతీశాడు.

ఎదురుగా కనిపించిన దృశ్యం చూసి శిలలా నిలబడిపోయాడు అభిలాష్.

వానలో తడిసిన గొడుగును పక్కనపెడుతూ “హాయ్’ అన్నట్లుగా చేయి ఊపింది ఇందాక తను చూసిన అమ్మాయి.

చుట్టూచూశాడు భయంభయంగా. అసలే పల్లెటూరు. ఇంత జరిగితే అంతంత చేసి చెప్పుకుంటారు. పైగా అర్ధరాత్రి, భోరున కురుస్తున్న వర్షం. ఈ వేళలో ఎవరైనా ఇద్దర్నీ అక్కడ చూస్తే నిప్పులేకుండానే కొంపలంటుకు పోవడం ఖాయం. ఆలోచనలతో సతమతమవుతున్న అతన్ని చూస్తూ “కనీసం లోపలికి కూడా రమ్మనరా’ అంది చొరవగా. కోటి కోకిలల సమ్మోహనరాగం చెవులలో ప్రతిధ్వనించింది.

చప్పున ఈ లోకంలోకి వచ్చాడు అభిలాష్. పక్కకి తప్పుకుని లోపలికి “రమ్మన్నట్లు’గా సైగచేశాడు. మనసులో భయంగా ఉన్నా అదృష్టం ఈ విధంగా కలిసొస్తుందని కలలో కూడా ఊహించలేదు. కొంతమందికి అవకాశాలు అంతగా కష్టపడకుండానే అప్రయత్నంగా కలిసివస్తాయి. వాటిని వాడుకోవడం, వదిలిపెట్టడం అనేది వారిమీద ఆధారపడి వుంటుంది. కొన్ని పనులు సాధించడానికి కొంతమంది విపరీతంగా శ్రమిస్తారు. కానీ వాటి ఫలితాలు అందేసరికి వాళ్ళు తమ జీవితాన్ని చాలా నష్టపోతారు.

అభిలాష్’కి ప్రయత్నం లేకుండానే అవకాశం వచ్చింది. ఉబ్బితబ్బిబ్బవుతున్నాడు మనసులో. కానీ పైకి కనబడ కుండా మామూలుగా ఉన్నాడు. ఇద్దరూ ఎదురెదురుగా చెరొక కుర్చీలో కూర్చున్నారు. బయటపడుతున్న చినుకుల చప్పుడు తప్ప ఇద్దరి మధ్యా మాటలు లేవు.

“చెయ్యెత్తారు... వచ్చాను... ఏమీ మాట్లాడకుండా అలాగే కూర్చున్నారు...” అంది.

“ఏదో అనుకోకుండా జరిగిపోయింది...” ఏమని చెప్పాలో తెలియలేదు.

“ఏదో చెప్పాలనుకున్నట్లున్నారు....” అంది.

“ఏదో చెప్పాలని కాదు... కానీ మీరు బాగున్నరనిపించి...” పూర్తిచేయలేక ఆగిపోయాడు.

“బాగుంటే చెయ్యెత్తేస్తారా?” మాటలో కోపం ధ్వనించింది.

“పోనీ... నేను చెయ్యెత్తితే మాత్రం మీరు గొడుగేసుకుని వచ్చేస్తారా?” అటో ఇటో తేల్చేయాలని మాట్లాడాడు. కానీ వచ్చిన అవకాశం ఎక్కడ చేజారిపోతుందోనని మనసులో భయపడసాగాడు. అవకాశం అంటే... అమ్మాయితో మాట్లాడాలని ప్రయత్నించడమా? లేక ఆమెనుంచి ఇంకేదైనా కోరుకుంటున్నాడా? తన వయసులో జీవితాన్ని అనుభవిం చాలనుకోవడం తప్పుకాదు. అలాగని అదేపనిగా ఆ ఊహలతో ఉండడం కూడా మంచిది కాదు.

“ఇంతకీ ఎందుకొచ్చారో చెప్పనేలేదు...” అన్నాడు.

కాసేపటి తర్వాత “ఇంట్లో ఎవరూ లేరు. మా అమ్మమ్మ వాళ్ళింటికి సెలవులకి వచ్చాను. ఈరోజు వెళ్ళాల్సింది. కానీ వాన వల్ల ఆగాల్సి వచ్చింది...” చెప్పడం ఆపి ఆగింది.

ఇద్దరూ ఒకే పరిస్థితిలో ఉన్నారు. చుట్టాలింటికి రావడం, కాకతాళీయంగా కలవడం, వానలో ఇంత దగ్గరగా కూర్చుని మాట్లాడడం అంతా కొత్తగా అనిపించసాగింది.

Contd... 15

ఆమెతో మాట్లాడకముందు ఆమె మీద ఏర్పర్చుకున్న అభిప్రాయాలు తప్పుగా అనిపించాయి అభిలాష్'కి. మనసులో తప్పు చేయాలని వున్నా కొన్నిసార్లు పరిస్థితులు సహకరించవు. కొన్నిసార్లు అవకాశాలు వాటంతటవే వస్తాయి. కానీ మనసులో ఏదో "తప్పు చేస్తున్నామన్న' భావన అంతర్లీనంగా ఉంటుంది. స్నేహితులతో కలిసి అమ్మాయిలకు సైట్ కొట్టడం, వాళ్ళని సరదాగా ఆటపట్టించడం మాత్రమే అతనికి ఇప్పటివరకూ అనుభవంలో వుంది. అనుకోకుండా ఇప్పుడు ఇలా జరగడం ఎందుకో మనసుని పట్టి గట్టిగా కుదపసాగింది. అందుకే "ఏదో పొరపాటుగా ప్రవర్తించానేమో.. సారీ..." అన్నాడూ అభిలాష్.

"అంటే వెళ్ళిపోమని అర్థమా?" కలువల్లాంటి కళ్ళు తళతళలాడాయి.

"అలా కాదు...అనుకోకుండా పొరపాటు జరిగిందని చెప్తున్నాను. మిమ్మల్ని వెళ్ళమని కాదు..." అన్నాడు.

"అంటే ఉండమంటున్నారా?"

"మీతో మాట్లాడడం కష్టమే..."

"అయితే కష్టం లేనివే మాట్లాడండి. మీ గురించి చెప్పండి" అంది.

"వాతావరణం ఆహ్లాదంగా వుంటే చర్చలు మొదలుపెట్టడం భావ్యంకాదేమో..."

"ఆహ్లాదంగా వుందని అనుభవాల కోసం వెంపర్లాడడం కూడా అంత మంచిది కాదు..." అంది.

"చల్లకొచ్చి ముంత దాస్తున్నారు..." అన్నాడు.

"బోర్ కొడితే నా వయసు వాళ్ళతో మాట్లాడాలనుకోవడం తప్పుకాదుగా..."

"తప్పుకాదు... అయినా ఇంత రాత్రిలో ఒకబ్బాయితో ఒంటరిగా ఇలా ఉండడం అంటే ఏమీ ఆశించకుండానే జరుగుతుందా?"

"సరే అయితే.... నేనిక వెళ్తాను...." లేవడానికి ప్రయత్నించింది.

గుండెల్లో రాయిపడింది అభిలాష్'కి. మాటకు మాటా పెరిగి ఏదో ప్రణయానికో, కొత్త అనుభవానికో దారితీస్తుం దనుకున్నాడు గానీ మొదటికే మోసం వస్తుందనుకోలేదు. అందుకే కంగారుపడుతూ "అయ్యొయ్యో... నా ఉద్దేశ్యం అది కాదండీ..." అన్నాడు.

"మరి ఏమిటంటారు? అయినా పిలవకుండానే వచ్చానని చులకనా?..."

"అంటే... అంటే... మీకొక విషయం చెప్దామని..." ఆగిపోయాడు సందేహంగా.

"చెప్పండి..." కళ్ళెగరేసింది.

"సంబంధం సాప్తపదీనం అన్నారు. ఇప్పటిదాకా ఏదో ఒకటి మాట్లాడుకున్నాం. అందువల్ల మనం స్నేహితులమైనట్లే. ఆ చొరవతోనే చెప్తున్నా. మీరంటే నాకిష్టం...." పూర్తిచేయకుండా ఆగిపోయాడు.

"కలిసి కాసేపు కాలేదు... అప్పుడే ఇష్టం, ప్రేమా అంటున్నారే.. పద్ధతి కాదేమో..." ఆగింది.

"నేను బయటపడ్డాను... మీరు మనసులోనే వుంచుకున్నారు" అన్నాడు. అన్నాడేగానీ తనేమి మాట్లాడుతున్నాడో తనకే తెలియట్లేదు. తన మాట తనకే కొత్తగావుంది.

వెళ్తానన్నట్లుగా లేచి రెండడుగులు ముందుకేసింది. తలుపు దగ్గరకెళ్ళి గడియతీయాలని ప్రయత్నించింది. అంతలోనే ఏమనుకుందో ఏమోగాని మళ్ళీ వెనక్కి వచ్చి అభిలాష్ ఎదురుగా కూర్చుంది.

"రెండు నిమిషాల మౌనం తర్వాత "అబ్బాయి, అమ్మాయి కలుసుకోవడంలో ఆంతర్యం ఇష్టం ప్రేమ అనేవి లేకుండా ఇంకేమీ వుండవా? కుదిరితే స్నేహితుల్లా సరదాగా మాట్లాడుకోవచ్చు, అనేక విషయాల మీద చర్చించుకోవచ్చు. అయినా... ఈ టైంలో రావడమే నామీద మీకు చులకనభావం కలిగించి వుంటుంది. అటువంటి భావం మీలో కలిగించి వుంటే మన్నించండి. పరిస్థితులు అనుకూలించాయని తప్పులు చేయడం, వాటి ఫలితాన్ని అనుభవిస్తూ అనుక్షణం బాధపడుతూ జీవితాన్ని గడపడం నాకిష్టం వుండదు. మనల్ని కనిపెంచిన తల్లిదండ్రులున్నారు, మనచుట్టూ సమాజ ముంది. వాళ్ళ కళ్ళుగప్పి తప్పులు చేయడానికి అనేక అవకాశాలు వస్తాయి. కానీ అంతరాత్మను కాదని తప్పులు చేయలేము... బై...." తలుపుతీసుకుని వెళ్ళిపోయింది.

గాలి ఘనీభవించింది.

ఆమె వెళ్ళినవైపే చూస్తూ స్థాణువులా నిలబడిపోయాడు అభిలాష్.

మెరుపు మెరిసి మాయమయింది.

వాకిలంతా చీకటితో నిండిపోయింది.

***







# తెలుగు కళా సమితి

వారునిర్వహించిన/సహకరించిన వివిధ కార్యక్రమాలు

Programs Organized/Supported by

**Telugu Fine Arts Society**






# దేవుడి గుట్ట

మధుకర్ వైద్యుల, హైదరాబాద్.

తూర్పున ఆకాశం పూర్తిగా తెలవారనేలేదు. ఊరి ఆడవాళ్లు ఒక్కరొక్కరిగా లేచి వాకిలి ఊడ్చి కళ్లాపి చల్లుతున్నారు. ఇంట్లో మరుగుదొడ్లు ఉన్నా.. ఆరుభయటి గాలికి అలవాటు పడ్డ కొన్ని జీవితాలు చేతిలో చెంబుతో చెట్లచాటుకు వెళుతున్నాయి.

కూ....కూ..కిచ...కిచ...కావ్ కావ్.....చెట్ల కొమ్మల్లో పక్షుల కిలకిల రావాలు. వాటి అరుపులు విని కుక్కలు భౌ...భౌమని అరుస్తున్నాయి.

"ఒరేయ్... రామన్న.... లింగయ్య..... రాజీగా ఉన్నారారా..... "సమ్మయ్య అరుస్తూ పరుగెత్తుకొస్తున్నాడు. అప్పటి వరకు ప్రశాంతంగా ఉన్న గ్రామంలో ఒక్కసారిగా అలజడి రేగింది. సమ్మయ్య అరుపులకు ఊరు ఊరంతా మేల్కొంది. అందరి ఇండ్లముందు బల్బులు వెలిగాయి. పడుకున్నవారు, అప్పుడే మెలకువ వచ్చిన వారంతా భయటకు పరుగెత్తుకు వచ్చి ఊరి మోతుబరి రాంరెడ్డి ఇంటి ముందు చేరారు.

పరుగెత్తుకుంటూ వచ్చిన సమ్మయ్య ఆ గుంపుకు ఎదురుగా చేరాడు.

"ఏంట్రా సమ్మయ్య...ఏమయింది? ఎలుగుగొడ్లు ఏమన్న తరిమినయా? దొంగలు ఎవరన్న ఎంటవడ్డరా?" లుంగీ, బనీను మీదున్న రాంరెడ్డి ప్రశ్నించాడు.

"అదేం లేదయ్య. గా పెద్దగుట్ట మీద...." ఆయాసపడుతూ అగిపోయాడు. అందరి ముఖాలు విచ్చుకున్నాయి. "పెద్దగుట్ట మీదా ఏమయ్యింది?" అందరి ఆలోచన అదే!

" ఆఁ... పెద్దగుట్ట మీదా ఏం జరిగిందిరా" రాంరెడ్డి నోట అనుమానం నిండిన ప్రశ్న ధ్వనించింది? అందరూ ఆయననే చూస్తున్నారు.

"గుట్టమీదా దేవుడు ఎలిసిండు" అసలు విషయం చెప్పేశాడు.

"దేవుడా" ఆశ్చర్యంగా అడిగాడు రాంరెడ్డి. "దేవుడు ఎలిసిండా? అందరూ ఒకరిముఖాలు ఒకరు చూసుకుంటూ గుసగుసలాడుతున్నరు.

అవును పటేలా. దేవుడే...పెద్దపెద్ద కళ్లు, పెద్ద బొట్టు, పేద్దా....నాలుక అచ్చం మనఊరి పోచవ్వ తల్లి లెక్కనే ఉన్నది.

రాంరెడ్డికి ఏం అనాలో అర్థం కాలేదు. గుసగుసలు ఎక్కువయ్యాయి.

తూర్పు దిక్కున సూర్యుడు వెలుగులు చిమ్ముతూ తెరలుతెరలుగా బయటకు వస్తున్నాడు.

"ఒరేయ్ సమ్మా....పదరా చూద్దాం..గుట్టలేందీ? దేవుడు ఎలుసుడేందిరా? అరేయ్ అందరూ రండి." రాంరెడ్డి అందరిని పురామాయించాడు.

అక్కడ నిలబడి ఉన్నవాళ్లంతా ఎవరి ఇండ్లకు వాళ్లు తాళాలు వేసి ఉన్న పళంగా గుట్టకు బయలుదేరారు. కొంతమంది ఇంట్లో ఉన్న కొబ్బరికాయలు, పసుపు కుంకుమలు కూడా తీసుకుని మరి బయలుదేరారు.

పదినిమిషాల్లో ఊరు ఊరంతా గుట్టమీదుంది. సమ్మయ్య చెప్పిన దగ్గర రాయితో చెక్కిన అమ్మవారి విగ్రహం దర్శనమిచ్చింది. అది ఎన్నో ఏళ్ల కాలంనాటి దానిలా పాతబడి ఉంది. విగ్రహాన్ని చూడగానే ఊరివాళ్లంతా చెంపలేసుకుంటూ కళ్లు మూసుకుని ఎవరికి తోచినట్లు వారు దండం పెట్టుకుంటున్నారు. కొంతమంది తమ వెంట తెచ్చిన పసుపు, కుంకుమ చల్లి కొబ్బరికాయలు కొడుతున్నారు. తెనుగోల్ల లచ్చిమికి పూనకం వచ్చింది.

"అరేయ్ మీ పాపాలు పండినయి. నన్ను నా గుట్ట మీదనుంచి పంపేయ్యాలని చూస్తార్రా' అంటూ పూనుతుంది. ఆమెను మరో ఇద్దరూ పట్టుకున్నారు.

“అయ్యో తల్లి ఇది నీ గుట్ట నిన్నెవరు పంపుతారు తల్లి, శాంతించు తల్లి శాంతించు’ ఎవరో వేడుకుంటున్నారు.

“నేను శాంతించాలంటే ఈ గుట్ట మీదా నా గుడి కట్టాలే. ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున జాతర చేయాలే. నా గుట్ట మీదా చిన్న రాయి కూడా కదల్చకూడదు. పూనకం వచ్చిన లచ్చిమి చెబుతోంది.

“అట్లనే తల్లి అట్లనే నీ వన్నట్లే చేస్తం. గుండి కడుతం తల్లి. తప్పకుండా కడుతాం. గ్రామస్తులు చెబుతున్నారు.

అప్పటి వరకు నోటమాట రాక నిలబడి పోయిన రాంరెడ్డి కాళ్లకింద భూమి కదిలినట్లనిపించింది. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన గుట్టను కరిగించి రాళ్లుగా మార్చి కోట్లు సంపాదించుకోవాలనుకుని ఇటీవలె క్వారీ పెట్టడానికి ప్రభుత్వ అనుమతి తెచ్చుకున్నాడు రాంరెడ్డి. దానికోసం లక్షలు ఖర్చుపెట్టాడు. కానీ ఇప్పుడు....ఇలా..ఏం మాట్లాడాలో తెలియక మౌనంగా నడుస్తూ ఇంటిదారి పట్టాడు.

ఇదంతా గమనిస్తున్న సమ్మయ్య ఆనందంతో నవ్వుకున్నాడు.

ఊరికి పడమరన పెట్టని గోడగా ఉండి. చెట్లు, చేమలతో పాటు వర్షకాలంలో గుట్టమీద పడే వర్షపునీరు కిందికి చేరి గుట్టకింద భూములకు నీరందించి పంటలు పండడానికి కారణమవుతుంది. పశువులకు పశుగ్రాసం, పక్షులకు ఆవాసం, ఊరివాళ్లకు సీతాఫలాలు అందిస్తున్న గుట్టను కరిగిద్దామనుకున్నాడు రాంరెడ్డి. ఊరిజనం ఎంత చెప్పిన వినకుండా అధికారులకు లంచాలిచ్చి మరి పర్మిషన్ తెచ్చుకున్నడు. అందుకే సమ్మయ్య పట్నం వెళ్లి అమ్మోరు విగ్రహాన్ని కొనుక్కొచ్చి గుట్టమీద పెట్టాడు. ఈ విషయం తెనుగు లచ్చిమికి మాత్రమే చెప్పి పూనకం వచ్చినట్లు నటించమన్నాడు. ఊరందరికోసం చేసే పనికనుక ఆమె కూడా ఒప్పుకుంది.

అదేం తెలియని ఊరిజనం దేవుడు వెలిశాడని గుడి కట్టడానికి సిద్ధమయ్యారు. ప్రజలందరికీ ఉపయోగపడే గుట్టను కాపాడుకోవాలనే తలంపుతో తలపెట్టిన తమ పథకం పారినందుకు సమ్మయ్య, లచ్చిమి ఆనందంతో ఇంటిదారి పట్టారు. ★★★





## Art Workshop by Sri. Moka Vijay Kumar


















## నీ ఇష్టం అనుకో ... మరి, నీకెప్పుడు అనిపిస్తుంది అలా?

**శ్రీ శిష్ట, డెలవేర్**

నాకు అనిపిస్తోంది ఇలా...
తరువాత నీ ఇష్టం...!!
నా కళ్ళలో మెరిసిన తడి తాలూకు ఎరుపుని చూసి
నీ చూపులు తాకిన వెన్నెల మెరుపు అనుకొంటావో
నా కన్నీటి సుడుల బరువు అనుకొంటావో
అది నీ ఇష్టం..
మాటలు లేని మన మధ్య మౌనాన్ని చూసి
నీకు రహస్యం చెపుతున్న నా మనసు గుసగుసలు అనుకొంటావో
నేను మితభాషిని అనుకొంటావో
అది నీ ఇష్టం..
భావరహితంగా నీ వైపు చూసినప్పుడు
నీ ఆలోచనల జడి వానలో పూర్తిగా తడిసి వున్నాను అని అనుకొంటావో
నేనొక జడ పదార్థం అని అనుకొంటావో
అది నీ ఇష్టం..
నీ ఎదురుగా వుండి నేను నేల వైపు చూపులు చూస్తుంటే నేను
నీ కళ్ళలోకి చూడలేక అని అనుకొంటావో
నీ నుంచి చూపు మళ్ళింది అని అనుకొంటావో
అది నీ ఇష్టం..
నీ పక్కనే వుండి నేను మాటలకి వెతుక్కుంటే
నీవు తప్ప నన్ను భావ శూన్యత ఆవహించింది అని అనుకొంటావో
నేను మాటలకి తడబడుతున్నాను అని అనుకొంటావో
అది నీ ఇష్టం..
మరి, నీకెప్పుడు అనిపిస్తుంది అలా?


Allstate.
You're in good hands.

**Venkat Malladi**
Agency Owner
Astute Financial Services, LLC

**Allstate Insurance Company**
123 Morris Street
Morristown, NJ 07960

Office 9736319700
Cell 7322667983
Fax 9735389022
venkatmalladi@allstate.com
www.allstate.com/venkatmalladi



**Your trusted Allstate advisor**

# తెలుగు కళా సమితి
# Telugu Fine Arts Society

## అభినందన పత్రం

తెలుగు సినీవనంలో దివ్య నటసుమంగా విరిసిన మృదు భాషి, స్మిత భాషి, బంగారు రంగు శోభితుడైన శ్రీ సుమన్ గారు నాలుగు దశాబ్దాలుగా తెలుగు, తమిళ, కన్నడ, హిందీ, ఒరియా, మరాఠీ మరియు భోజ్‌పురీ భాషా చిత్రాలలో హీరోగా వీర, ధీర, గంభీర పాత్రలను పోషించి ఉత్తమ నటునిగా ప్రేక్షకుల హృదయాలలో స్థానం పొంది విలన్‌గా వైవిధ్యాన్ని చూపి, కారెక్టర్ ఆర్టిస్ట్‌గా విలక్షణతను ప్రదర్శిస్తూ కళామతల్లి సేవలో పునీతులవుతున్నారు.

పుట్టింది, పెరిగింది చెన్నైలో, నటునిగా ఎదిగింది తెలుగు, తమిళ రాష్ట్రాలలో... కాని స్థిరపడింది భారతీయ ప్రేక్షకుల హృదయాల్లో... 'సుమనస్' అనే సంస్కృత శబ్దానికి అర్థం దేవత అని... సుమన్ గారు ఒక నటుడిగా అడుగిడి క్రమంగా తన మంచితనంతో, మానవతతో దైవీ గుణాన్ని కలిగి తన పేరుకు సార్థక్యాన్ని కలిగించారంటే అతిశయోక్తి కాదు!

కరాటే మరియు వివిధ రకాల మార్షల్ ఆర్ట్స్‌లో నిష్ణాతుడైన సుమన్ గారు కనీసం నటన గురించి కలలో కూడా అనుకోలేదు. అనుకోకుండా 'నీచల్ కులం' తమిళ చిత్రంలో పోలీస్ ఆఫీసర్‌గా పరిచయమయ్యారు. భానుచందర్ ప్రోత్సాహంతో తమ్మారెడ్డి భరద్వాజ గారి ఇద్దరు కిలాడీలు చిత్రంలో హీరోగా పరిచయమై, తరంగిణి సినిమాలో అద్భుతంగా నటించి తిరుగులేని నటునిగా నిలదొక్కుకొన్నారు. సితార, నేటి భారతం, దేశంలో దొంగలు పడ్డారు, మెరుపుదాడి వంటి ఎన్నో ఉత్తమ చిత్రాలలో హీరోగా కౌబాయ్‌గా నటించారు. సుమన్ గారి ఫైటింగ్స్ కోసం జనాలు సినిమాలు ఎగబడి చూసేవారన్నది యధార్థం.



బావ బావమరిది చిత్రంలో అద్భుతంగా నటించి ఉత్తమ నటునిగా నంది పురస్కారాన్ని అందుకొని 'అన్నమయ్య' చిత్రంలో శ్రీ వేంకటేశ్వరునిగా నటించి ప్రేక్షకులచే నీరాజనం అందుకున్నారు. సూపర్‌స్టార్ రజనికాంత్‌గారి శివాజీలో విలన్‌గా తన బహుముఖ ప్రజ్ఞను చాటుకున్నారు. హాలీవుడ్ చిత్రం 'డెత్ & టాక్సీస్'లో నటించిన సుమన్ గారు 150 చిత్రాలలో హీరోగాను మరియు అన్ని భాషలను కలుపుకొని మొత్తం 400 చిత్రాలలో నటించారు. ప్రసిద్ధ రచయిత డి.వి.నరసరాజు గారి మనవరాలిని వివాహమాడి తెలుగింటి అల్లుడైన సుమన్ గారు మరెన్నో చిత్రాలలో నటించి ప్రేక్షకులను అలరించాలని, వీరికి ఆయురారోగ్య ఐశ్వర్యాలను ఆ భగవంతుడు అనుగ్రహించాలని ఆశిస్తూ తెలుగు కళా సమితి సవినయంగా సమర్పిస్తున్న అభినందన పత్రం.

**Sudhaker Uppala**
President, TFAS

**Madhu Rachakulla**
Secretary, TFAS

**Executive Committee & Board of Trustees**

www.tfasnj.org

April 20 2019

## సామెతలూ, మూలాలూ

బండారు రాజారావు, న్యూ జెర్సీ

మనం తరుచుగా వాడుకునే చాలా సంస్కృత సామెతలకి మూలాలు కొన్ని గొప్ప సంస్కృత శ్లోకాలు.

ఈ క్రింది సామెతలకి మూల శ్లోకాలేమిటో చెప్పగలరా?

| | |
|---|---|
| 1. ధర్మో రక్షతి రక్షిత: | 11. శతం విహాయ భోక్తవ్యం |
| 2. సత్య మేవ జయతే | 12. అతి సర్వత్ర వర్జయేత్ |
| 3. అహింసా పరమో2ధర్మ: | 13. బుద్ధి: కర్మానుసారిణీ |
| 4. ధనం మూలమిదం జగత్ | 14. వినాశ కాలే విపరీత బుద్ధి: |
| 5. జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదపి గరీయసి | 15. భార్యా రూప వతీ శత్రు: |
| 6. కృషితో నాస్తి దుర్భిక్షమ్ | 16. స్త్రీ బుద్ధి: ప్రళయాంతక: |
| 7. బ్రాహ్మణానామనేకత్వం | 17. వృద్ధ నారీ పతి వ్రతా |
| 8. యథా రాజా తథా ప్రజా | 18. అతి వినయం ధూర్త లక్షణమ్ |
| 9. పుస్తకం వనితా విత్తం పర హస్తం గతం గత: | 19. ఆలస్యం అమృతం విషమ్ |
| 10. శత శ్లోకేన పండిత: | 20. దండం దశ గుణం భవేత్ |





**FOR ALL YOUR REAL ESTATE NEEDS RESIDENTIAL/COMMERCIAL**

**WE ARE HERE TO HELP YOU**

**REALTY MARK PLATINUM**

**1430 OAK TREE ROAD, ISELIN, NJ 08830**

**732-515-2997/732-208-4389**

**WE OFFER VARIOUS PLANS WHEN YOU**

**BUY OR SELL YOUR HOME**

**PLEASE CONTACT US 732-515-2997/732-208-4389**

Government of School Education of AP

&

# పాఠశాల

Paatasala Inc., A 501 C (3) Certified, Non Profit Organisation

సమర్పించు

## తెలుగు పలుకు

4 సంవత్సరాల తెలుగు బోధన

...ఆన్‌లైన్‌ద్వారా కూడా తెలుగులో శిక్షణ

**Register Online Today** | **Registrations Open!!**

## Classes begin from SEPTEMBER 2019-20

### Centres

**ROBBINSVILLE | SOMERSET | NORTH BRUNSWICK**

* ఎన్ఆర్ఐ తెలుగు పిల్లలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పాఠశాల ఇంక్, యుఎస్ఎ అందిస్తున్న అపురూప కానుక
* 5 సంవత్సరాలు నిండిన పిల్లలకు క్లాస్ రూమ్ మరియు ఆన్ లైన్ ద్వారా తెలుగు బోధన
* 2వ మరియు 4వ సంవత్సరాంతంలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సర్టిఫికేట్ ల ప్రదానం
* శాస్త్రీయ పద్ధతిలో రూపొందించిన సిలబస్
* ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రచురించిన పాఠ్యపుస్తకాలు

**Courses:**
TAARANGAM | PALUKU
ADUGU | PARUGU | VELUGU

**Fee $250**

Contact Details:

| RAM VEDANTHAM | KUMAR TADEPALLI | ROJA VENKAT |
|---|---|---|
| Area Director - (732) 543-4655 | Center Director - (609) 619-1790 | Center Coordinator - (732) 762-1835 |
| SOMERSET | ROBBINSVILLE | NORTH BRUNSWICK |

Registrations at
**www.paatasala.net**

మన తెలుగు.. మన పిల్లల కోసం...

paatasala4usa

# తేడా

నామని సుజనా దేవి, హుస్నాబాద్

'హాయ్.. స్వాతీ... hearty congratulations... ఒలంపిక్స్ కి సెలెక్ట్ అయ్యావట కదా....'

'ఆ... థాంక్ యు సాయి...... ఎంతో కష్ట పడ్డా .... ఫలితం వచ్చింది...కాని ఇంకా ముందు ఉంది అసలైన కాలమంతా.... దానికే ఈ కసరత్తు .....అన్నట్లు బిజీ లో ఉన్నాను. తీరిగ్గా మళ్ళీ చేస్తా.... ..శివను కూడా అడిగినట్లు చెప్పు..బై '

'ఓ కే.... బెస్ట్ అఫ్ లక్... శివ తరఫున కూడా... ఒకే ఉంటాను..మళ్ళీ పతకం సాధించాక మాట్లాడతాను ...బై' సాయి పెట్టేసాడు.

స్వాతి, సాయి,శివ ముగ్గురు చిన్ననాటి స్నేహితులు. చదువులయిపోయి సాయి బాంక్ లో జాబ్ చేస్తూ, శివ సైనికునిగా చేస్తూ, స్వాతి క్రీడల్లో రాణిస్తు పెళ్ళిళ్ళు కూడా చేసుకున్నా స్నేహ బంధం మాత్రం కొనసాగుతూనే ఉంది.

శివ కు చేయక చాలా రోజులయ్యేసరికి శివకు కూడా ఫోన్ చేసాడు సాయి.

'హాయ్ రా శివా... ఎక్కడున్నావ్ ...ఎలా ఉన్నావ్...'

'హాయ్ రా.. బార్డర్ లో డ్యూటీ వేసారు. అక్రమంగా బార్డర్ దగ్గర జొరబడి, నిద్రపోయే జవాన్లను వెన్నుపోటు పొడిచిన దగ్గరనుండి ఇక్కడ చాలా మార్పులు జరిగాయి. ఇటీవల మళ్ళీ చొరబాట్లకు తెగబడిన వారికి చాలా ధీటైన జవాబిచ్చాం. ఇవన్నీ ఎప్పటికీ ఉండేవే గాని నువ్వు, మా చెల్లి ,మన ఫ్రెండ్స్ ఎలా ఉన్నారు ?'

'ఆమెకేం బానే ఉంది. అన్నట్లు నీకు హార్టీ కంగ్రాచ్యులేషన్స్ .... బుల్లి శివ రాబోతున్నాడట గా...'

'థాంక్యు రా.... అయినా నీకెలా తెలిసింది...ఇంటి కెళ్ళావా....'

'ఆ.... స్వాతి ఫోన్ లో చెబితే , మొన్న మీ ఇంటి కెళ్లాము.... ఈ సారి నువ్వు సెలవులకొచ్చినపుడు, మిమ్మల్నిద్దరినీ కలిసి రమ్మని మా చెల్లి శిరీషతో చెప్పి వచ్చాం. శిరీష ప్రెగ్నెంట్ కదాని స్వీట్ తీసుకుని వెళ్లాం. మాస్టర్ శివ వచ్చాక గ్రాండ్ పార్టీ అన్నమాట. శిరీష ఎంత మంచిదో తెల్సా.... ...' పెళ్ళయ్యాక ఆరు నెలలైనా కలిసి లేకపోతిరి. అందుకే శివ ని సైన్యం లో చేరొద్దు అన్నా వినలేదమ్మా...' అని నేనంటే శిరీష ఏమందో తెలుసా..... 'అన్నయ్యా అలా దేశానికి సేవ చేసే భాగ్యం ఎంత మందికి వస్తుంది. ఆ అవకాశం వచ్చినందుకు ఆయన ధన్యుడు. ఆయనను ప్రోత్సహిస్తే మనం కూడా దేశానికి సేవ చేసిన వాళ్ళమవుతాం.' అందిరా. పైగా కొత్తగా పెళ్ళయ్యాక ఎవరైనా పండగకి తల్లిగారింటికి వెళతారు. శిరీషను వాళ్ళ అమ్మా వాళ్ళు తీసుకేలతామని వచ్చినా,'నేను వెళితే ఇక్కడ వయసు పైబడిన అత్తా మామలు ఒంటరి వాళ్ళవుతారు' అని వెళ్ళలేదురా... నిజంగా అంత మంచి భార్యను పొందిన నువ్వు అదృష్టవంతుడివిరా... నాకెంత సంతోషంగా అనిపించిందంటే నీ స్వభావానికి సరిగా సరిపోయే అమ్మాయి అనిపించింది...'

'నిజమేరా...నేను అదృష్టవంతుడినే... అమ్మా వాళ్ళ గురించి ఇంతకు ముందు బెంగ గా అనిపించేది. ఇప్పుడు తను నా లాగే చాలా ప్రేమగా చూస్తుంది... నాకు ఇక వాళ్ళ గురించి బెంగ లేదు.... తన డెలివరీ వరకు లీవు తీసుకుని వస్తారా.... సరే గాని ఇంకా విశేషాలేంటో చెప్పు...'

'ఆ...మన స్వాతి ఒలంపిక్స్ కి ఎన్నికయింది.ఆ విషయం నీతో పంచుకుందామని చేసాను. తను కూడా నిన్ను గుర్తు చేసినట్లు చెప్పమంది...బిజీగా ఉంది...తర్వాత మళ్ళీ చేస్తానంది..... నిజంగా మీరు దేశం గర్వ పడే ముద్దు బిడ్డ లురా.....ఏమిటీ..సిగ్నల్స్ మధ్యలో కట్ అవుతున్నాయి...'

'అవునురా...ఇక్కడ ఒక్కోసారి సిగ్నల్స్ ఉండవు. విపరీతమైన చలి...సరేలే ...మళ్ళీ చేస్తాలేరా..... స్వాతికి విషెస్ మెస్సేజ్ చేస్తాను.... ఇక ఉంటాను రా '

★★★★★★★★★★★

'హాయ్ రా శిరీ...హాయ్ బంగారం....ఎలా ఉన్నావ్...'భా ర్యకు ఫోన్ చేసాడు శివ.

'బానే ఉన్నానండీ...మీరెలా ఉన్నారు... పేపర్ లో 'బార్డర్ లో ఇంకా కొనసాగుతున్న అల్లర్లు'అని చదువుతుంటే గుండె భయంగా కొట్టుకుంటుంది. మీరు బాగా ఉన్నారు కదా...'

'నాకేం ...భేషుగ్గా ఉన్నాను. ఇక్కడ ముష్కరులు తెగబడి, కావాలని కవ్విస్తున్నారు. అయినా మనమేం తక్కువ తినలేదు... ఒక్కొక్కరు ఒక్కో ఆటంబాంబు.... సరే గాని సాయి ఫోన్ చేసాడు. పండక్కి కూడా వెళ్ళకుండా అత్తామామల కోసం ఉండి పోయావని మెచ్చుకుంటుంటే, ఎంత గర్వంగా అనిపించిందో తెలుసా... నేనెంత అదృష్టవంతుడినో....'

'same to you...ditto...' చిలిపిగా అంది.

'ఇంతకీ మన మాస్టర్ శివ ఏమంటున్నాడు...'

'చిన్న కాళ్ళతో తంతూ ఎప్పుడెప్పుడు బయట పడాలని ఆత్రపడుతున్నాడు... నాన్న ఉంటేనే గాని బయటకు రాను అని మారాం చేస్తున్నాడు. అయినా బుల్లి శివనే రావాలా.. చిన్నారి శిరీష రాకూడదా...'

'అని నేనన్నానా... ఎవరైనా ఇష్టమే...కాని 'మాస్టర్ శివ' అయితే నా వారసునిగా మళ్ళీ సైన్యం లో చేర్పించోచ్చు... నేనయితే ఎదో సైనికుడిలా ఉన్నా కాని వాడు మమ్మలనందరినీ శాసించే కమాండర్ కావాలి... అమ్మా నాన్న వాళ్ళు బావున్నారా...' అంటూ కాస్సేపు వాళ్ళతో కూడా మాట్లాడి పెట్టేసాడు.

★★★★★★★★★★★★★

'సరిహద్దుల్లో తెగబడిన ముష్కరులు...ఆరుగురు ముష్కరుల హతం... వీర మరణం పొందిన ముగ్గురు జవాన్లు...' టీ వీ న్యూస్ లో వచ్చే వార్తలు వింటున్నారు హాల్లో కూర్చున్న శివ అమ్మా, నాన్నలు.

లోపల ఉన్న శిరీష సెల్ మోగటంతో... తీసుకోవడానికి వస్తూ వార్త విని ఒక్క ఉదుటున హాల్లో కొచ్చింది, మనస్సులోనే శివ క్షేమంగా ఉండాలని ముక్కోటి దేవతలకు, శత సహస్ర కోటి దండాలు పెట్టుకుంటూ. కాని ఆమె వినతి చేరేలోపలే అనర్థం జరిగిపోయిందని నిరూపిస్తూ 'రామా పురం గ్రామానికి చెందినా శ్రీరంగం శివ కూడా ఏంతో వీరోచితంగా పోరాడి వీరమరణం పొందారు ..' ఇంకా టీవీ లో వార్తలు వస్తున్నాయి... చెవి దగ్గర ఆనించుకున్న సెల్ లో నుండి కూడా అదే విషయం ధృవీకరించారు... శివ అమ్మానాన్నలు వార్త వింటూనే గుండెలు బాదుకుంటూ రోదిస్తున్నారు. శిరీష ఆమాట వింటూనే స్పృహ కోల్పోయి కుప్పకూలిపోయింది.

★★★★★★★★★★★

'ఒలంపిక్స్ లో విజయకేతనం ఎగరేసిన స్వాతికి ప్రధానితో పాటు, రాష్ట్ర ప్రభుత్వాల శుభాకాం క్షలు భారీ నజరానాలు..అంతే కాక దేశ కీర్తిని ఇనుమడించిన స్వాతికి క్రీడాకారుల సంఘం, క్రీడాకారులు, పెద్ద పెద్ద కంపెనీలు భారీగా ప్రకటిస్తున్న బహుమతులు....'

'వీరమరణం పొందిన సైనికుడు శివ' వార్తలు చదువుతున్న సాయి కన్నీరుమున్నీరయ్యాడు.

ఆ రోజు శివ చనిపోయిన పదకొండవ రోజు. కర్మ కాండకు హాజరయ్యాడు సాయి. శిరీష జీవచ్ఛవంలా ఉంది. ఆమెకు ఆరోజు స్పృహ తప్పాక హాస్పిటల్ లో డెలివరీ ఐ బాబు పుట్టాడు. అందరూ ఆమె భర్తే మళ్ళీ ఆమె కడుపులో పుట్టాడన్నారు. బాలింతయినా ఆమె శోకానికి అంతం లేదు. చనిపోయిన రోజు చూడడానికి రాలేక పోయిన మంత్రి ఈ రోజు వచ్చాడు. ఆమె భర్తకు సంబంధించిన పత్రాలు అన్నీ తీసుకుని వచ్చి ఇక్కడ అందరి సమక్షం లో మీటింగ్ లా పెట్టి అందజేయడానికి ప్రభుత్వం తరపున వచ్చాడు. అంతా ఆ వీర సైనికుని పటం ముందు సమావేశమయ్యారు.

'దేశం కోసం ప్రాణాలర్పించే అవకాశం అందరికీ రాదు. అలా ప్రాణ త్యాగం చేసిన ధన్య జీవి 'శివ' . ఆలోటు పూడ్చలేనిది. మళ్ళీ ఆయన కోరిక మేరకు పుట్టిన బాబుని కూడా సైనికునే చేస్తాననడం ఆ వీర సైనికుని భార్య శిరీష

దేశ భక్తికి నిదర్శనం. ఆయన్ను కన్న తల్లితండ్రులకు, ఆమెకు చేతులెత్తి నమస్కరిస్తున్నాను. ఇంకా రావాల్సిన మరి కొన్ని బెనిఫిట్లు త్వరలో అందజేస్తాము... ధన్యవాదాలు.' అమరజీవి శివ గురించి కొంచెం సేపు చెప్పి, వారిని బాధ పడవద్దంటూ ఓదార్చి , చివరగా ఈ మాటలతో ఉపన్యాసం ముగించాడు మంత్రి .

'..అమ్మా...మీరేమయినా మాట్లాడతారా...' మంత్రి స్పీచ్ ముగించగానే శిరీషను అడిగారు అక్కడున్న వారు .

శిరీష మౌనంగా చేతులు జోడించింది మాట్లాడ లేనన్నట్లు.

'ఇంకెవరైనా ఆయనతో ఉన్న అనుబంధాన్ని పంచుకోగోరుతున్నాము ' అనగానే సాయి లేచాడు.

'మంత్రివర్యా... నేను రెండు నిమిషాలు మాట్లాడతాను. నేను శివ ఫ్రెండ్ ని. మంత్రిగారికి , ఇక్కడున్న అందరికీ నమస్కారాలు.. ఈ సందర్భంగా ప్రభుత్వానికి నాదొక వినతి. ఒలంపిక్స్ లో పతకాలు సాధించి దేశభక్తిని నిరూపించిన వారికి, ప్రభుత్వంతో పోటీపడి నజరానాలు ప్రకటించిన అందరికీ ప్రణామాలు. ఇక్కడ మనమంతా ఇంత నిర్భయంగా, సంతోషంగా, ప్రశాంతంగా ఉన్నామంటే అందుకు కారణం దేశ రక్షణకై శారీరక, మానసిక శ్రమలను లెక్క చేయక కుటుంబాలకు దూరంగా ఉండి కర్తవ్య నిర్వహణ చేస్తున్న సైనికులే... ఎంత చెప్పినా వారి గురించి తక్కువే... మరణం కి మించిన విషాదం లేదు. కీలక ఆధారమైన సైనికుడు మరణిస్తే ఆ కుటుంబం ఆర్ధికంగా, మానసికంగా నరకం అనుభవిస్తుంది. పతకాలు సాధించిన క్రీడాకారులకు ఉన్న గుర్తింపు, ప్రాణ త్యాగం చేసిన సైనికుని లేకపోవడం బాధాకరం. ఇద్దరూ దేశం కోసం శ్ర మించినవారే. కానీ విజేతలకు ఎన్నో బహుమతులు ప్రకటించిన ప్రభుత్వం వీర మరణం పొందిన సైనికునికి ఎందుకు ప్రకటించడం లేదు. మిగతా పెద్ద పెద్ద కంపనీలు దేశ భక్తీ ఉంటె, వీళ్ళకెందుకు ప్రకటించడం లేదు... పేపర్లో కూడా వాళ్ళ కిచ్చిన ప్రాముఖ్యత వీర సైనికునికి ఎందుకు ఇ వ్వడం లేదు. దయచేసి మనస్సున్న మహానీయులంతా పునరాలోచించ మని వినతి...' అక్కడున్న వారందరి మనస్సులు కలిచివేసినట్లు కళ్ళ నుండి నీళ్ళు కారుతుంటే అంతా చప్పట్లతో హర్షాన్ని వెలిబుచ్చారు.


అవాక్కైన మంత్రి... సాలోచనగా తల పంకించాడు.

★★★★★★★★★★★★



**Drawings from students of Art Workshop**



## TFAS in association with Vihangam Yoga

## Celebrates International Yoga Day : June 22, 2019













మనఃశరీరములకు ఉపయోగపడే ప్రక్రియ యోగా

మనందరి కోసం తెలుగు కళా సమితి తెచ్చెనుగా

మనోల్లాసమును మదికి కలిగించిన విహంగ యోగా!!

# మెరుపు

కొమరవోలు సరోజ

గవేష్ కి మనస్సంతా వికలంగా ఉంది. శాంభవి భర్త మురహరి కనబడితే అతని గొంతు నులిమి చంపెయ్యాలన్నంత ఆవేశం కల్గుతోంది. గతరాత్రి గవేష్ తమ్ముడు దినేష్ చెప్పిన సమాచారం సామాన్యమైంది కాదు.

శాంభవి వదిన కాల్చుకుని మరీ చనిపోయింది. ఆమె పెళ్ళి చేసుకుని కనీసం ఐదు సంవత్సరాలు కూడా కాలేదు. అన్నయ్యా, ఆమెను నువ్వు చేసుకుని ఉంటే ఇప్పుడీ దారుణం జరిగి ఉండేది కాదు. మామయ్యకూ, ఈ కడుపుకోత ఉండేది కాదు. అన్నా వదినల దుఃఖం చూడలేకపోతోంది అమ్మ. నిన్న అక్కడ కర్మకాండ ముగిసాక… మామయ్యనూ, అత్తయ్యనూ, మాతో తీసుకొచ్చాం..

తమ్ముడు చెప్పిన మాటలు కొంతవరకే గవేష్ చెవులకెక్కాయి..

****

గవేష్ మేనమామ కూతురు శాంభవి. గవేష్ కంటే రెండేళ్ళు వయస్సుతో పెద్దది కావటం వల్ల వరహీనం అంటూ మామయ్య ఒప్పుకోక పోవడం వల్ల గవేష్ కి శాంభవి కి పెళ్ళి జరగలేదు. తర్వాత చాలా రోజులకు శాంభవి ప్రేమ పేరుతో సుడిగుండంలో పడిపోయింది. అత్తగారూ, ఆడపడచూ, భర్త కలసికట్టుగా పెట్టే బాధ భరించలేక ..ఇలా అయితే ఇంక నేను బతకలేను అన్న శాంభవితో… కికికి… ఇహిహి …అంటూ వెక్కిరించి కిరోసి న్ డబ్బా, అగ్గిపెట్టి తెచ్చి అక్కడ పెట్టాడు మురహరి. ఆ తరువాత రెండు రోజుల తరవాత జరిగిన సంఘటనే ఇది..

శాంభవి అత్తగారూ, భర్తా, ఆడపడుచూ ఒక గదిలో కూర్చుని ఏవో గుసగుసలూ, శాంభవిని వంట ఇంటి కుందేలుగా మార్చారు. ఎంత చేసినా వారికి తృప్తి లేదు. రోజూ ఏదో ఒక పేచీ..గొడావా..

అత్తవారింట్లో జరుగుతున్న భాగోతం ఎవరికీ చెప్పలేదు. ప్రేమ పెళ్ళి కనుక తనే తన సమస్యను పరిష్కరించుకోవాలనుకుంది కానీ.. ఆమెకు సాధ్యం కాలేదు.

ఎట్లాగూ చస్తుంది లేరా..! ఇంకా హాస్పటలెందుకు అందిట మురహరి తల్లి. అంతా కట్ట కట్టుకుని మూడు రోజులు ఇంట్లోనే ఉంచారట. ఆ భగభగ మంటలకు ఓర్చుకోలేక అల్లాడిపోయింది శాంభవి. అప్పుడు హాస్పటల్ కి తీసుకెళ్ళి తల్లిదండ్రులకు కవురు పెట్టారు. వాళ్ళు వెళ్ళే సరికి అంతా ముగిసిపోయింది. విషయం బయటకి పొక్కకుండా జాగ్రత్త పడ్డారు.

గవేష్ విపరీతంగా బాధపడ్తున్నాడు.

శాంభవి కాపురం సవ్యంగా సాగడం లేదని తనకు మాట మాత్రంగా సూచన ప్రాయంగానైనా తెల్సి ఉంటే తను ఆమెను తీసుకొచ్చి పెళ్ళి చేసుకునేవాడు. ఆమెకు ఇష్టమైతే.. లేకపోతే..

ఆమెను చదివించి..తన కాళ్ళ మీద తను నిలబడేలాగా అయినా సహాయ, సహకారాలందించే వాడు. నిద్రపోదామని ఎంత ప్రయత్నించినా అతనికి గుండెలనిండా గుబులు నిండి ఉండటం వల్ల దుఃఖం ముంచుకొస్తోంది. ఇంతకాలం శాంభవి ఆనందంగా ఉంది అనే తను అనుకున్నాడు. తను కెనడా వచ్చి సుమారు ఇరవై రెండేళ్ళయింది. మధ్యకాలంలో ఎన్నో మార్పులు. తను టొరొంటోలో పి.హెచ్.డి చేయడం ల్యాబ్ లో ఉద్యోగం అన్నీ జరిగిపోయాయి.

తనకి ప్రొఫెసర్ కి ఉండవల్సిన లక్షణాలన్నీ పుష్కలంగా ఉన్నప్పటికీ రిసెర్చంటే మహా ఇష్టం కావడం వల్ల ఇలా సెటిలైపోయాడు. ఒంటరి జీవితం తనకి బాగా అలవాటయిపోయింది. ఈ వయస్సులో ఇంకొకళ్ళతో తను కలిసి జీవించలేడేమో అనే భయం.. తనని పెళ్ళి దూరంగా నెట్టేస్తోంది.

ఆ రోజు సాయంత్రం యథాప్రకారం ల్యాబ్ నుండి రాగానే టీ కప్పుతో కిటికీ దగ్గర కూర్చుని తదేకంగా బయటకు చూస్తున్నాడు గవేష్.

ఎవరో ఒక తెల్ల పిల్ల. నల్ల పిల్లవాడూ కలిసి ఒకే గొడుగు లో వెళ్తున్నారు. వాళ్ళిద్దరూ అతుక్కుపోయినట్లు ఒకే దేహంలాగా నడుస్తున్నారు. అతనేదో గట్టిగా మాట్లాడుతున్నాడు. ఆ పిల్ల హాయిగా పకపక నవ్వుతోంది. కిటికీ తలుపులు తెరచి ఉండడం మూలంగా వాళ్ళ నవ్వులూ, మాటలూ అస్పష్టంగా వినబడుతున్నాయి.

చిటపట చినుకులు పడుతూనే ఉన్నాయి. తనకీ ఆ రకంగా వో తోడు ఉంటే బాగుండుననిపించింది. మళ్ళీ అంతలోనే చెప్పలేని భయంతో గుండె ఝల్లుమంది. మనస్సు గతాన్ని గడ్డపారతో తవ్వడం ప్రారంభించింది.

ఇంతలో.. బ్రహ్మాండం బ్రద్దలైనట్లు పటపటమనే ధ్వనులతో ఉరుములూ, మెరుపులూ మధ్యలో తెల్లటి వడగండ్లు. అంతటితో ఆగకుండా పెద్ద మెరుపూ. గతంలో అతనికి ఆ మెరుపు అత్యద్భుతమైన, మహోన్నతమైన కాంతిలా అనిపించేది. అయితే ఈ రోజది కొరివి దెయ్యంలా అనిపించింది.

తన పొరపాటుకు క్షమించమని ఎవర్నడగాలి? శాంభవి రూపం.. మాటలూ పదే పదే కళ్ళముందు మెదులుతున్నాయి. తనకన్నీ ప్రశ్నలే! ఈ జటిల సమస్యకు పరిష్కారం తనకు తలకు మించిన పని. ఇతరులకు సలహాలిచ్చినంత సులభం కాదు తన ప్రశ్నలకు సమాధానాలు!

ఎవరో మునివేళ్ళతో సున్నితంగా తలుపు మీద తడుతున్న సవ్వడి. రెండుసార్లు విన్న తరువాత లేచి మెల్లగా తలుపుతీసాడు. ఎదురుగా కార్నేషన్ పూల గుత్తితో గుణసుందరి.

ఏంటలా చూస్తున్నారు. ? పూలగుత్తితో ప్రపోజ్ చేస్తారనుకుంటే మరీ అపర ప్రవరాఖ్యుడి గెటప్ ఇచ్చేస్తున్నారు. అందమైన పలువరస తళుక్కుమనేలా నవ్వి.. పూలగుత్తితో పాటు గవేష్ ని కౌగిలించుకుంది. గవేష్ కొద్దిగా దూరం జరిగి నేను ప్రవరుణ్ణే కాదు. తమరు వరూధినీ కాదు. నేనసలు దారి తప్పనూ లేదు..కానీ ఇంతకీ ఏంటి సంగతీ..? ఇలా ఊడిపడ్డావు?

ఏముందీ..వర్షంలో తడవడం ఇష్టం నాకు. నువ్వు కూడా ఎంజాయ్ చేస్తావ్ గా! ఏంటి జోరు! బహువచనం నుండి ఏకవచనానికొచ్చావ్?

ఏదో ఒక వచనం గానీ, పద బయటికి..అంటూ అతన్ని బయల్దేరదీసింది. మార్పు అవసరం తన మనస్సుకు అనుకున్న గవేష్ కూడా అడ్డు చెప్పలేదు.

* * *

కిటికీ మూసి టీ సింక్ లో పారబోసి, మంచమెక్కి ముసుగు తన్ని పడుకున్నాడు. నిద్రాదేవిని ఎంత స్మరించినా కరుణ శూన్యం. ఫోన్ చేసి ఎవరితో నన్నా మాట్లాడితే కానీ..అ ఎవరు అనే వ్యక్తి ఎవరు? ఏమని మాట్లాడాలి?

తన పొరపాటుకు క్షమించమని ఎవర్నడగాలి? శాంభవి రూపం.. మాటలూ పదే పదే కళ్ళముందు మెదులుతున్నాయి.

తనకన్నీ ప్రశ్నలే! ఈ జటిల సమస్యకు పరిష్కారం తనకు తలకు మించిన పని. ఇతరులకు సలహాలిచ్చినంత సులభం కాదు తన ప్రశ్నలకు సమాధానాలు!

ఎవరో మునివేళ్ళతో సున్నితంగా తలుపు మీద తడుతున్న సవ్వడి. రెండుసార్లు విన్న తరువాత లేచి మెల్లగా తలుపుతీసాడు. ఎదురుగా కార్నేషన్ పూల గుత్తితో గుణసుందరి.

ఏంటలా చూస్తున్నారు. ? పూలగుత్తితో ప్రపోజ్ చేస్తారనుకుంటే మరీ అపర ప్రవరాఖ్యుడి గెటప్ ఇచ్చేస్తున్నారు. అందమైన పలువరస తళుక్కుమనేలా నవ్వి.. పూలగుత్తితో పాటు గవేష్ ని కౌగిలించుకుంది.

గవేష్ కొద్దిగా దూరం జరిగి నేను ప్రవరుణ్ణే కాదు. తమరు వరూధినీ కాదు. నేనసలు దారి తప్పనూ లేదు..కానీ ఇంతకీ ఏంటి సంగతీ..? ఇలా ఊడిపడ్డావు?

ఏముందీ..వర్షంలో తడవడం ఇష్టం నాకు. నువ్వు కూడా ఎంజాయ్ చేస్తావ్ గా! ఏంటి జోరు! బహువచనం నుండి ఏకవచనానికొచ్చావ్?

ఏదో ఒక వచనం గానీ, పద బయటికి..అంటూ అతన్ని బయల్దేరదీసింది. మార్పు అవసరం తన మనస్సుకు అనుకున్న గవేష్ కూడా అడ్డు చెప్పలేదు.

****

వాళ్ళిద్దరూ ఒకే గొడుగు కింద నడుస్తున్నారు. క్షణక్షణానికీ గుణసుందరి మామిడిచెట్టుకు అల్లుకున్న మల్లెతీగలా అయిపోతోంది. మత్తుమత్తుగా మాట్లాడుతోంది..

వయ్యారమొలకపోస్తోంది. గారాలు పోతోంది. ఎంగేజ్ మెంట్ ఉంగరానికెప్పుడు ఆర్డరిస్తారు? మరీ ఎక్కువ పెట్టకేం! పదివేల డాలర్లు చాల్లే! మళ్ళీ పెళ్ళికి డబ్బు కావాలి కదా!

గవేష్ ఏదో అనేలోపులోనే అతని నోటిని తన పెదవులతో బంధించేసింది. అంతటితో ఆగిందా అంటే అదీ లేదు. అతని క్రింది పెదవిని కసక్కున కొరికింది. అతను తన చూపుడు వేలుతో రక్తాన్ని తుడుచుకుని నీ సంగతి చెబుతా ఉండు.. అంటూ తన ప్రతిభ చూపించాడు.

అబ్బా నొప్పి..మొరటు..! ముసిముసిగా ముద్దుగా..గోముగా విసుగు నటిస్తూ ఇంకా ఇంకా అతని మీదకి వాలిపోయింది.

ఏయ్ పిల్లా! ఆ మొరటు దనం కోసమేగా పరిగెత్తుకుంటూ తమరొచ్చింది. నవ్వాడు గవేష్.

అబ్బా! తొందరగా పెళ్ళి చేసుకుని నేను ఉద్యోగం మానేస్తాను. ఎలాగూ నాదేమంత గొప్ప జాబ్ కాదుగా. నువ్వేమో ఆ బేస్ మెంట్ అపార్ట్ మెంట్ ఖాళీ చేసెయ్! ఇంచక్కా మంచి ఇల్లు కొనుక్కుందాం!

ఆమె చెబుతూనే ఉంది అతను వింటున్నాడో! లేదో కానీ! వారిద్దరి శరీరాలు మాంచి స్పందనకు గుర్రై రెస్పాన్స్ చేస్తున్నాయి. వర్షం హెచ్చయింది.

వాళ్ళిద్దరూ అలా గువ్వల్లాగా గొడుగు క్రింద కొంత సేపు ఉండిపోయారు.

ఆహా! ఎంత హాయిగా ఉంది!

ఈ వాన ఆగకుండా, ఈ చీకటి విడిపోకుండా! మా తనువులు ఇలాగే ఉండిపోతే ... అద్భుతం! పరమాద్భుతం.. అనుకున్నాడు గవేష్.

మళ్ళీ ఆకాశంలో మెరుపు బై..! చెప్పాడు గవేష్.

వర్షం పైగా చీకటి, నన్ను డ్రాప్ చెయ్యొచ్చుగా! ఏం కొరుక్కుతింటానా?

చాల్లే కొరుకుడు..పద...!

ఇద్దరూ అలాగే నడుస్తూ గుణసుందరి ఉండే అపార్ట్ మెంట్ బిల్డింగ్ దగ్గరికివెళ్ళారు. ఆమె ఎలివేటర్లో ఎక్కేదాక అక్కడ నిలబడి ఆలోచిస్తూ తన ఇంటివైపు నడక సాగించాడు గవేష్.

****

అది మార్ఖాం రోడ్ మీద ఉన్న కాఫీ షాప్. గుణసుందరీ.. నేను చెప్పేది జాగ్రత్తగా వినండి చెప్పాడు గవేష్. చిరునవ్వే ఆమె జవాబు.

శాంభవి అకాల మరణం నా గుండెల్లో తీరని ఆవేదన రేపింది. అవి నాకు పూర్తిగా అవగాహనలేని రోజులు. లేకపోతే తను నాకంటే రెండేళ్ళు పెద్దదయినంత మాత్రాన కలిగే నష్టమేమిటని ఆలోచించ లేకపోయాను. పెద్దవాళ్ళలా అంటే కాబోలు అనుకున్నాను.

సరే మన విషయానికొస్తే ఎప్పుడూ నగలూ, చీరెలూ, ఇళ్ళూ లాంటివి మాట్లాడే స్త్రీలంటే నాకంత పెద్ద సదభిప్రాయం లేదు. నా ఉద్దేశ్యంలో వాళ్ళ మనస్సు అంతా డొల్లలాగా వెల్తిగా ఉంటుందనీ, ఆ వెల్తిని నగలలాంటి వాటితో నింపుకోవడానికి ప్రయత్నిస్తారని నా అభిప్రాయం. ప్రారంభంలో బంగారమంటారు. తరువాత రత్నాలు, కెంపులూ, గోమేధికాలు, ట్రిప్పు, వగైరా, వగైరా ఇవన్నీ కాదంటే రాక్షసుల్లా బిహేవ్ చేస్తారు. మాటా మాటా పెరిగి పట్టుదలొస్తే డైవోర్సంటారు. ఇంక జీవితాంతం నాకొచ్చే జీతం..నాకు టీ త్రాగడానికి కూడా మిగలదు. అమ్మగార్కి సమరిపించుకోవాలి.

అందరూ అలాంటి వారే ఉంటారా? లేదు... కానీ నా దురదృష్టం కొద్దీ అదే నా లలాట లిఖితమైతే నేనసలు భరించలేను. అందుకే నేను పెళ్ళి అనే సమరంలో దూకదల్చుకోలేదు.

సమరమని మీరనుకుంటే..నేనేం చెప్పలేను. కానీ..మిమ్మల్ని నేను బాగా ఇష్టపడుతున్నాను. ఇంకా చెప్పాలంటే సీరియస్ గా లవ్ చేస్తున్నాను.

దీన్ని లవ్ అని నేనననుు. ఒకలాంటి మోజు, వ్యామోహం, మత్తు, కాంక్ష. ఇదంతా తాత్కాలికం.

నాకంటే పదేళ్ళు చిన్న మీరు. మీలా నేను తెల్లగా లేను. బట్టతల కూడాను. నాలో ఏం చూసి మీరు నన్ను కోరుకుంటున్నారో నాకు సరిగ్గా అర్థం కావడం లేదు కానీ.. మీరు ప్రయత్నిస్తే మీకు అనుకూలుడైన వ్యక్తి అందం, ఐశ్వర్యం అన్నీ ఉన్నవాడు భర్తగా లభించడం అసాధ్యమేమీ కాదు.

అందరూ అలాంటి వారే ఉంటారా? లేదు... కానీ నా దురదృష్టం కొద్దీ అదే నా లలాట లిఖితమైతే నేనసలు భరించలేను. అందుకే నేను పెళ్ళి అనే సమరంలో దూకదల్చుకోలేదు.

సమరమని మీరనుకుంటే..నేనేం చెప్పలేను. కానీ..మిమ్మల్ని నేను బాగా ఇష్టపడుతున్నాను. ఇంకా చెప్పాలంటే సీరియస్ గా లవ్ చేస్తున్నాను.

దీన్ని లవ్ అని నేనననుు. ఒకలాంటి మోజు, వ్యామోహం, మత్తు, కాంక్ష. ఇదంతా తాత్కాలికం.

నాకంటే పదేళ్ళు చిన్న మీరు. మీలా నేను తెల్లగా లేను. బట్టతల కూడాను. నాలో ఏం చూసి మీరు నన్ను కోరుకుంటున్నారో నాకు సరిగ్గా అర్థం కావడం లేదు కానీ.. మీరు ప్రయత్నిస్తే మీకు అనుకూలుడైన వ్యక్తి అందం, ఐశ్వర్యం అన్నీ ఉన్నవాడు భర్తగా లభించడం అసాధ్యమేమీ కాదు.

ఇప్పుడు ఈ వేడిలో తొందరపడి పెళ్ళి చేసుకున్నా తర్వాత క్రమేపీ మీరు నేను కూడా సంతోషంగా గడపలేం. అందుచేత మనం స్నేహితుల్లాగా ఉండటమే శ్రేయస్కరం. కాఫీ చల్లారిపోతుంది.. తీసుకోండి.. కాఫీ కప్పుని ఆమె ముందుకు జరిపాడు గవేష్.

సరేలెండి.. మీరు ఏకవచన ప్రయోగం మాని బహువచనంతో సంబోధిస్తుంటేనే నాకనిపించింది... మీరేదో తీవ్రంగా ఆలోచిస్తున్నారనీ, భయపడ్తున్నారనీ, నన్ను కొంత దూరంగా ఉంచాలనుకుంటున్నారనీ..

అవును బాగానే గ్రహించారు! క్రిందటి వారం మన్ మధ్య ఏదైతే ఆవేశంలో, పరిస్థితుల ప్రభావం, పరిసరాల అనుకూలత, మీరు నేను ప్రవర్తించిన తీరూ కేవలం ఒక కలలాగా భావించండి!

గుణసుందరి ముఖం పాలిపోయింది. మరొక ముఖ్య విషయం మీకు చెప్పాలి. మీరు నాకంత దగ్గరగా మెలిగినప్పుడు కేవలం నా బాడీ మాత్రమే రెస్పాన్సు చేసింది. సైన్సు బ్యాక్ గ్రౌండ్ ఉన్న వ్యక్తిగా మీకీ నిజం చెప్పాలనిపించింది.

ఒక స్నేహితుడిగా మీకు నా వల్ల జరిగే ఉపకారమేదైనా ఉంటే సంకోచం లేకుండా నన్నడగండి.

నేనీరోజు మీ దృష్టిలో లవ్ అనేదాన్ని త్రోసిపుచ్చినందుకు మీరు కొన్ని రోజులు, కొన్ని గంటలు లేకి కొన్ని వారాలు బాధపడితే పడవచ్చు గానీ, అందువల్ల మీకు తప్పక భవిష్యత్ లో మేలు జరుగుతుంది.

ఈ గులాబీలు తీసుకోండి. స్నేహానికి చిహ్నామైన పసుపురంగు గులాబీల పొట్లాన్ని ఆమె చేతి కిచ్చాడు గవేష్. దుఃఖానికి రాని నవ్వుని తెచ్చుకుని థాంక్యూ..అంటూ కాఫీ అందుకుంది.

మన బస్ 102 వార్టెన్ సబ్ వే వచ్చేస్తోంది రండి పిలిచాడు గవేష్.


నేను నెక్స్ట్ బస్ లో వెళ్తా. నాకిక్కడ కాస్త పనుంది. మీ ఇష్టం.. గవేష్ బస్సెక్కాడు. బస్సు కదిలి కనుమరుగు కాగానే..చేతిలోని పూల పొట్లాన్ని ముక్కలు చేసి అక్కడే ఉన్న గార్బేజ్ కేన్ లో పడేసి.. బోడి గొప్ప.!


వీడు వీడి ఆదర్శాలూను. అనుకుంటూ తన ఆఫీసులో తన వెంట పడ్తున్న వేణు గురించి ఆలోచిస్తూ..అక్కడే ఉన్న బ్యూటీపార్లర్ లోకి అడుగుపెట్టింది గుణసుందరి. ****

# మిరపకాయ 'బజ్జీ

సరోజా కృష్ణ

అంగడి పీట పై అందముగ గనబడు
సువాసనలు వెదజల్లు దూరమునుండి
పసిడి రంగు ఛాయ పసందుగనుండు
తనువు తడిమిన తన్మయమెంతో గల్గు
మేను తాకిన బహు మృదువుగనుండు
పొంగురంగులతో  పొగరెంతో గల్గియుండు
కొప్పుబట్టి కొరొకిన నషాళమునకంటు
ముచ్చెమటలు కారు ముఖమునుండి
నీరు నింపు నిక్కముగ నయనములయందు
అపుడు తెలియు దాని గుడిసేటి గుణము
ముఖమెంత యెఱ్ఱ బడిన గాని  అశృవులు
రాలిన గాని బిందెడు నీళ్ళు తాగిన గాని
ఆరగింతురు నన్ను ఆనందముగ మఱల మఱల





Drawings from students of Art Workshop

# అక్క మహాదేవి 'వచనాలు'

నారాయణ స్వామి వెంకటయోగి, న్యూ జెర్సీ

మతఛాందసవాదాన్ని, స్త్రీలపై అణచివేతను ధిక్కరించిన మహాదేవి అక్క 'వచనాలు'

దక్షిణాది రాష్ట్రమైన మైసూర్ లో, పన్నెండవ శతాబ్దం లో, ద్రావిడ భాష కన్నడ లో మత ఛాందస వాద వ్యతిరేక కవిత్వాన్ని తన 'వచనాల్లో ' బలంగా పలికిన ప్రముఖ మహిళా కవి అక్క మహాదేవి. తన కాలంలో మతఛాందసవాద వ్యతిరేక కవిత్వాన్ని రాసిన కవుల్లో తను ముందు వరసలో నిలుస్తుంది. అట్లా ధిక్కార కవిత్వం రాసిన కవులను వీరశైవ కవులని పిలిచేవారు. వీళ్ళందరి కవితల్లో ఆయా కవులను గుర్తించగలిగే ఒక వాక్యం సంతకం లా ఉంటుంది. ఉడుతాడి అనే గ్రామంలో జన్మించిన అక్క మహాదేవిని పదో యేట ఒక గుర్తు తెలియని గురువు శైవ మతంలోకి, శివుని ఆరాధనలోనికీ బలంగా ఆకర్షితురాల్ని చేశాడు. అక్క మహాదేవి శివుని మరో రూపమైన మల్లికార్జునున్ని తన సర్వస్వంగా, తన ప్రేమగా, ప్రియుడుగా భావించి 'మల్లె కన్నా తెలుపైన దేవుడు' తన మల్లికార్జునుడు అని, 'చెన్న మల్లికార్జున' అనే మకుటంతో తన 'వచనాలు' రాసింది. గొప్ప సౌందర్యవతి, అత్యంత ప్రతిభావంతమైన వ్యక్తిత్వం గలిగిన అక్క మహాదేవి మానవమాత్రులను తన భర్తగా స్వీకరించడానికి అంగీకరించలేదు. కౌశికుడనే స్థానిక నాయకుడు అక్క మహాదేవిని బలవంతంగా పెళ్లి చేసుకున్నా అతి త్వరలోనే ఆ పెళ్లి విఫలమవుతుంది. ఆమె తన కవితల్లో మానవమాత్రుడైన భర్తకూ, తన దివ్యమైన మల్లికార్జునునికీ మధ్య నలిగిపోతూ కవిత్వం రాసింది.

అమ్మా వాళ్ళందరికీ
ఛాతీలో ముండ్లున్నాయి
వాళ్ళనెవరినీ నా కౌగిలిలోకి తీసులోను
నా చెన్న మల్లికార్జునుని తప్ప

పెళ్లి అయినంక అతి తక్కువ కాలం లోనే భర్తను, కుటుంబాన్ని, సామాజిక బంధనాలను వదిలేసింది, భక్తి మత్తులో మునిగిపోయి, స్త్రీలను అణచివేసే ఆనాటి సామాజిక నియమ నిబంధనలను, మత ఛాందస వాదాన్ని ధిక్కరించి తన దుస్తులను వదిలేసి, తన నగ్నత్వాన్ని కేవలం తన కేశాలతోనే కప్పుకొని మల్లికార్జునుని వెతుక్కుంటూ సంచరిస్తూ పోయి కళ్యాణ నగరానికి చేరుకుంది. అక్కడ అప్పటికే ప్రఖ్యాతి చెందిన వీరశైవ కవులు అల్లామ, బసవలు స్థాపించిన సంఘానికి చేరుకుంది. అల్లామ అక్క మహాదేవిని 'తన భర్త ఎవర'ని అడిగితే చెన్న మల్లికార్జునుడు అని సమాధానం చెప్తుంది.

'బట్టలెందుకు విప్పేసావు? మళ్ళీ నగ్నత్వాన్ని ఎందుకు కేశాలతో కప్పుకున్నావు?' అని అడిగితే ఇట్లా సమాధానమిస్తుంది తన 'వచన' రూపంలో కవిత్వమై ...

ఫలం లోలోపల పూర్తిగా
పరిపక్వమయ్యే దాకా
పై చర్మం విడిపోదు

నా శరీరం పై ప్రేమగుర్తులను చూసి
నువ్వు తట్టుకోలేవు, గాయపడతావు.

ఓ సోదరుడా నన్ను వేధించకు ఇంకా అనవసరంగా
నన్ను నేను చెన్న మల్లికార్జునికే
సంపూర్ణంగా అంకితమయ్యాను.

ప్రఖ్యాత కవి, మేధావి, అనువాదకుడు యే కె రామానుజన్ అక్క మహాదేవిని 'ప్రేమ పుత్రిక' గా అభివర్ణించాడు. 1970 ల్లో చికాగో విశ్వవిద్యాలయం లో అక్క మహాదేవి 'వచనాలను' అనువాదం చేశాడు. తన కాలం లోనే అక్క మహాదేవి గొప్ప కవిగా

పేరుపొందింది. ఆమె వచనాలు అద్భుతమైన కవితా వాక్యాలుగా పరిగణించబడినాయి. ఆమె కవిత్వం లో తనకూ చెన్న మల్లికార్జునికీ మధ్య గాఢమైన ప్రేమను, సామాజిక నియమాలను విభేదించి ధిక్కరించిన ప్రేమను, 'సమాజ విరుద్ధమైన' , 'చట్ట విరుద్ధమైన' ప్రేమను ప్రకటించింది. ఆమెను నూటికి నూరుపాళ్లు వీరశైవ ధిక్కార కవిగా చెప్పుకోవచ్చు. స్త్రీలపై అన్యాయంగా అమలవుతున్న అనేక ఛాందస నియమాలను వ్యతిరేకించింది.

నీ ఊపిరి
నాసికల్నిండా నిండినంక
ఇక సువాసనల పూలెందుకు?
శాంతీ, నెనరూ, అంతులేని ఓపికతో
నీకు నువ్వే యజమాని వైనంక
ఇంకా కాళ్ళు ముడుచుకు కూర్చుని
తెలుసుకోవడానికి యెముంటుంది?
మొత్తం ప్రపంచమే నీవైనంక
ఇంకా ఒంటరితనం యేమిచెయ్యగలుగుతుంది
ఓ చెన్న మల్లికార్జునా

------------------------

నా శరీరమే నీ అద్దమైనప్పుడు
ఇతరులకెట్లా సేవచేస్తుంది?

నా జ్ఞాపకాలే నీ జ్ఞాపకాలైనప్పుడు
గుర్తుంచుకోవడానికేమి మిగిలి ఉంటుంది?

ఒక సారి నా శరీరమే నీ హావభావాలైనప్పుడు
ఇంకా నేనెట్లా ప్రార్థించగలను?

నాకు తెల్సిందంతా నీవే అయినప్పుడు
ఇంకా తెల్సుకోవడానికి ఏముంది?

నేనే నువ్వయిపోయి
ఓ చెన్న మల్లికార్జునా
నిన్నే మరిచిపోయాను

-----------------

చేతిలోని నాణాలను దొంగిలించగలరు
ఈ దేహానికే స్వంతమైన
సంపదనెట్లా దొంగిలించగలరు?

శరీరమ్మీదనుండి
చివరి వస్త్రపు దారాన్ని లాగెయ్యగలరు
కానీ నగ్నత్వం కప్పుకున్న
లోలోపలి శూన్యాన్ని
ఎవరు లాగెయ్యగలరు?

మూర్ఖులారా
చెన్నమల్లికార్జునుని ఉదయకాంతిని
ధరించిన నన్ను
ఎవరూ సిగ్గుపరచలేరు

పట్టు వస్త్రాల వెనుక, వజ్రవైఢూర్యాల నగల వెనుక
దాచుకోవడానికింకా నాకేమున్నది?

--------------------

ఒకటి కాదు రెండు కాదు
మూడూ నాలుగూ కాదు
ఎనభై నాలుగు యోనుల్నుండి
వచ్చాన్నేను

వచ్చాన్నేను అసంభావ్యమైన
ప్రపంచాలనుండి

తాగేసానెంతో నెప్పినీ, ఆనందాన్నీ
గత జన్మల్లో ఏమన్నా కానీ
ఓ చెన్న మల్లికార్జునా

ఈ ఒక్క రోజన్నా నా  మీద
కాసింత కరుణ చూపు

భూమ్మీద పైపైన ఎగిరే రాబందుకు
ఆకాశంలో లోతులు తెలుస్తాయా
చంద్రునికి తెలిసినట్టు?

నడిఒడ్డున తేలే నాచుమొక్కకు
తెలుస్తాయా  నీటి లోలోతులు
కలువపూలకు తెలిసినట్టు

చుట్టూ ఎగిరే ఈగలకు తెలుస్తాయా
అద్భుతమైన పూల పరిమళాలు
తేనెటీగలకు తెలిసినంత?

ఓ చెన్న మల్లికార్జునా
నీకొక్కడికే తెలుసు
భక్తుల అనేకానేక మార్గాలు
దున్నపోతులమీద ఎగిరే
ఈ దోమల కెట్లా తెలుస్తుంది

---------------

భర్త లోపలా
ప్రియుడు బయటా
ఇద్దరినీ సంబాళించలేను

ఈ ప్రపంచమూ
నీ ప్రపంచమూ
రెండింటినీ సంబాళించలేను
ఓ నా చెన్న మల్లికార్జునా
ఒక చేత్తో పాడుగాటి విల్లునూ
మరో చేత్తో గుండ్రటి కాయనూ
సంబాళించలేను కాక సంబాళించలేను

----------------


ఒక సారి చెట్టు మీదినుండి
పండును కోసేసినంక
ఎవరు ఆకుల్ని తెంపేశారో
ఎవరు పట్టించుకుంటారు?

ఒక సారి నువ్వు వదిలివెళ్లిపోయాక
ఈ స్త్రీతో ఎవరు పడుకుంటారో
యెవరు పట్టించుకుంటారు?

ఒకసారి నువ్వు పాడుపెట్టి పోయాక
ఈ భూమి నెవరు దున్నుతారో
ఎవరు పట్టించుకుంటారు?

ఒకసారి నా చెన్న మల్లికార్జునునికి
ఈ శరీరం వశమయ్యాక
ఎవరు పట్టించుకుంటారు
దీన్ని కుక్కలు ముట్టుకుంటే
నీళ్ళలో నాని చివికిపోతే

**Drawing from students of Art Workshop**



# Thanks to all our supporters



# Thanks to all our Media Partners

# "ఉపనయనం .... ఓ సరదా కథ"

(What's app message)

**వింజమూరి వేణు**

ఉమాపతి ఒక తెలుగు ఉపాధ్యాయుడు.

అతను ఆంగ్ల పదాలను మక్కికి మక్కి అనువాదం చేసి మాట్లాడుతుంటాడు.

ఉమాపతి సెల్ మోగుతోంది. అతను అది ఎక్కడ వుందో కనపడక వెతుకుతూ "నా చరవాణి ఎక్కడ? చరవాణీ ఎక్కడున్నావే?" అని గట్టిగఅరుస్తూ వుంటే, కిచన్ లో కిచిడీ చేస్తున్న భార్య కనకం కోపంగా "చరవాణా అదెవత్తీ?" అంటూనడ్డి మీద చేతులు పెట్టుకొని చేతిలో గరిటతో సహా వచ్చింది.

"అదేనే కనకం! నా సెల్ ఫోను".

"అలా అఘోరించ వచ్చుగా!" అని, "మీ చొక్కా జేబులో వుంది" అని చెప్పి వెళ్లి పోయింది.

వెంటనే తెచ్చు కొని ఆకుపచ్చ మీట నొక్కి "ఎవరూ?" అన్నాడు.

"నేను బావా! రమాపతిని. మా అబ్బాయి గణపతికిఈ నెల పదో తేదీన ఉపనయనం చేస్తున్నాము. మీరూ, చెల్లి తప్పక రావాలి. ఏ ట్రైన్ కి వస్తారో చెప్తే స్టేషన్ కి కారు పంపిస్తాను".

"సరే వస్తాం లే బావా!" అని సెల్ పెట్టేసి భార్యను "కనకం! యిటు రావోయ్" అని పిలిచాడు.

"మీ అన్న కొడుకు ఉపనయనం అట. తప్పక రమ్మన్నాడు. అంచేత 'దరిద్ర రథం'లో రెండు శయనాలు పుస్తకం చెయ్యమని సంతోషకర ప్రయాణాల వాడికి నీ చరవాణి లో చెప్పేయ్" అన్నాడు.

కనకం నెత్తి కొట్టుకుంటూ "మీ భార్య నైన పాపానికి 'దరిద్ర రథం' అంటే 'గరీబ్ రథ్' అనీ 'శయనాలు' అంటే 'బెర్త్స్' అనీ అర్థమయింది.

ఆ పుస్తకం చెయ్యడమేమిటో? ఆ సంతోష ప్రయాణాల వాడెవడో? మీరే వివరించండి".

"అదేనే! మన వెనక వీధిలో ఆనంద్ ట్రావెల్స్ వాడికి బుక్ చెయ్యమని చెప్పు".

"అధికార భాషా చైర్మన్ గారూ! మీకో దండం" అని రెండు చేతులూ శబ్దం వచ్చేలా కొట్టింది కనకం.

దోవకి పూరీ కూరా చేసుకొని బయల్దేరారు.

ట్రైన్ ఎక్కి సర్దుకొని కూచున్న తర్వాత, "కనకం! అసలే నీది ద్విగవాక్ష శయనం, మెళ్ళో నగలూ గట్రా జాగ్రత్త" అన్నాడు ఉమాపతి.

"ఈ ద్విగవాక్ష శయనం ఏమిటండీ ?"

అంటే "సైడ్ లోయర్ బెర్త్" వివరించాడు.

కనకం నిట్టూర్చి "నా రవ్వల గాజులూ, చంద్ర హారం పక్కింటి పంకజం దగ్గర జాగ్రత్త చెయ్యమని ఇచ్చి వచ్చాను, మిగతావి నా బాగు లో జాగ్రత్తగా వున్నాయి లెండి" అంది.

"అయ్యో! ఏ లెక్కా పత్రం లేకుండా వాళ్ళింట్లో ఎందుకు పెట్టావే?

రేప్పొద్దున ఆవిడ నా దగ్గర పెట్టలేదంటే ఏమి చేస్తావే? అసలే ఆమె మొగుడు మన్మథరావు పానబోతూ, పరిభ్రమణ బోతూనూ" అన్నాడు.

"పానబోతూ, పరిభ్రమణబోతూ ఏమిటండీ?" అంటే "తాగుబోతూ, తిరుగు బోతూ" అని వివరించాడు ఉమాపతి.

"మహానుభావా! ఇంగ్లీషు పదాలకే అనుకున్నా తెలుగు పదాలకు కూడా పర్యాయ పదాలు కనిపెడుతున్నారా?" అని తల బాదుకుంది.

"అది సరే కానీ! మనకు ఆ తెలుగు ఖాతా కార్యాలయం లో తాళపేటిక ఒకటి విలపించింది కదా! అందులో పెట్టి రావలిసింది" అన్నాడు.

కాసేపు ఆలోచించి "ఓహో! ఆంధ్రాబ్యాంక్ లో లాకర్ ఒకటి ఏడిచింది కదా!" అని అర్థం చేసుకొని "మీరే పెట్టి వచ్చి ఉండవచ్చు కదా!" అని దబాయించే సరికి నోరు మూసుకొని పడుకున్నాడు.

పొద్దున్నే హైదరాబాద్ చేరారు.

"మీ అన్న చతుశ్చక్ర వాహనం(కారు) పంపిస్తానన్నాడు. పంప లేదు చూశావా?" అని సరే "ఈ త్రిశ్చక్ర వాహనం లో వెడదాం" అంటూ (ఆటో) మాట్లాడాడు.

అని సరే "ఈ త్రిశ్చక్ర వాహనం లో వెడదాం" అంటూ (ఆటో) మాట్లాడాడు.

ఫంక్షన్ హాల్ దగ్గర దిగి లోపలికి వెళ్ళి

"దరిద్ర రథం లో వస్తానని దూరవాణి లో చెప్పాను కదా!

ఫంక్షన్ హాల్ దగ్గర దిగి లోపలికి వెళ్ళి "దరిద్రరథం లో వస్తానని దూరవాణి లో చెప్పాను కదా! చతుశ్చక్ర వాహనం పంపలేదేమిటీ?" అని బావ మరిదిని నిలదీశాడు.

రమాపతి తెల్లబోయి చూస్తూ వుంటే కనకం వివరించింది.

"సారీ బావా! మా అబ్బాయి కారు తీసుకొని వెళ్ళాడు. సమయానికి కారు యింట్లో లేదు" అన్నాడు రమాపతి .

ఈ లోపల తమకిచ్చిన గదిలో సామాను సర్దేసి కనకం త్వరగా స్నానం చేసి కనకాంబరం పట్టుచీర కట్టుకొని ముస్తాబై, "నేను పెళ్లి మండపం లోకి వెళ్తున్నాను" అంటూ, త్వరగా తయారై వెళ్ళిపోయింది.

ఉమాపతి తయారై "అరే నా ఉపలోచానాలు (కళ్ళజోడు) ఎక్కడ?" అని కళ్ళజోడు కోసం వెతికాడు. కనపడ లేదు. అలాగే తడుముకుంటూ మండపంలోకి వెళ్ళాడు. అంతా మసక మసక గావుంది ఎవరూ సరిగ్గా కనపడడం లేదు. భార్య కోసం వెతుకుతున్నాడు.

'కనకం ఎక్కడుందీ?' అనుకుంటూంటే, అక్కడే కనకాంబరం చీర కనపడింది. 'అదిగో కనకం ఇక్కడే వుంది' అనుకుంటూ వెళ్లి కొంగు పట్టుకొని లాగాడు.

ఆవిడ తిరిగి చూసి ఉమాపతి గూబ గుయ్యిమని పించింది.

"ఏమిటీ తిక్క తిక్కగా వుందా?" అని అంటే, "ఏమైందంటే నా ఉపనయనాలు కనపడ లేదు" అని ఉమాపతి ఏదో చెప్పబోతూంటే ఆవిడ భర్త వచ్చి కాలర్ పట్టుకొని "ఉపనయనానికి వచ్చి ఉపనయనాలు కనబడ లేదంటా వేమిటి?" అంటూ కొట్టబోతుంటే, కనకం చూసి పరిగెత్తు కొచ్చి ఆపి "అన్నయ్యగారూ!

ఆయన మా ఆయనండీ! క్షమించండి. ఏదో పొరబాటు అయింది" అంటూ "ఏమిటండీ! ఇదీ" అంటే,

"కనకం! నీవు కనకాంబరం చీర కదా కట్టుకుంది. చీర ఎప్పుడు మార్చావు? నా ఉపనయనాలు కనపడక నేను చస్తుంటే?" అన్నాడు.


"అబ్బా! ఫంక్షన్ లో గంట కొక చీర మారుస్తాము.

ఇంతకీఉపనయనాలేమిటి? అంది. "నా కళ్ళజోడు కనపడ లేదు" అన్నాడు ఉమాపతి.

కనకం నెత్తి బాదుకొని "నిన్నరాత్రి రైల్లో నా బాగు లో పెట్టారు కదా!" అని తీసి కళ్ళకు తగిలించి, అందరికీ సారీలు చెప్పి వెళ్ళింది.

ఊరికి బయల్దేరి వెళ్ళేటప్పుడు, రమాపతి బావ గారిని ఆట పట్టిస్తూ "బావా! ఈ సారి వచ్చేటప్పుడు ఉప ఉపనయనాలు దగ్గరుంచుకో! అంటే స్పేర్ కళ్ళజోడు అన్నమాట" అన్నాడు. **

**Drawings from students of Art Workshop**





# CENTER FOR KUCHIPUDI DANCE








## KUCHIPUDI, FOLK, FUSION DANCE CLASSES FOR ALL AGES AND LEVELS AT

- SOMERSET
- EDISON
- WEST WINDSOR
- MONROE
- BORDENTOWN
- SOUTH JERSEY
- KENDALL PARK



**CENTER FOR KUCHIPUDI DANCE**

**Artistic-Director : Indira Sreeram**

(A dance school with more than 20 yrs of experience in the Tristate)

For more info :please call or email: 732-476-8745 (cfkdance@gmail.com)

**http://www.kuchipudidancecenter.com**

*With Best Compliments from...*

# SIDDHENDRA
## KUCHIPUDI ART ACADEMY

SIDDHENDRA KUCHIPUDI ART ACADEMY

**Swathi Atluri**
Artistic Director
732 429 2948
kuchipudi_usa@yahoo.com



**NJ, NY, CONNECTICUT AND PENNSYLVANIA**

UNDAVALLI
CONSTRUCTIONS

ఈ ఉగాదికి
ఫ్లాట్ అగ్రిమెంట్ చేసుకోండి.
ప్రతి నెల అద్దె పొందండి.

**2 BHK, 3 BHK, 4 BHK &**
**4 BHK Duplex from 1200 SFT – 4160 SFT**
**LUXURY FLATS**

APRERA APPROVED

HAPPY Ugadi



**668 LUXURY APARTMENTS** **On VJA - GNT National Highway at KAZA TOLL PLAZA**

SRIVALLI
PRAVAS
*Your Heaven on Earth*

Club House / Swimming Pool / Kids Pool / Multi-Purpose Function Hall / Mini Theatre
Amphitheatre / Cafeteria / Well Equipped Gymnasium / Aerobics/Meditation Hall / Jogging Track
Yoga Room / Health Spa / Children's Play Area / Outdoor Cricket Court / Basket Ball Court
Badminton Court / Shuttle Court / Elder Parks / Squash Court / Table Tennis / World Class Sports

+1 314 256 9132 (USA), 88 22 77 8888 ( INDIA) sales@ucpl.io www.ucpl.io